Peg No 1118 — 315893

విడిపత్రిక 2 అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Tuesday, 26-10-1943 No. 173

బ్రిటిషు మంత్రివర్గంలో మార్పులా?

అమెరీగారి ఉనికి సంశయాస్పదము

యుద్ధమంత్రి గ్రిగ్‌గారి బర్తరఫ్?

లండను, అక్టోబరు 23.—

సర్ కింగ్‌స్లీ వుడ్డుగారు మరణించినప్పుడే ప్రభుత్వవర్గాల నన్నిటిని తిరగదోడి పూర్తిగా మార్పులుచేస్తారని అంతా అనుకొన్నారు కాని, ఇప్పుడు పార్లమెంటు కొత్త సమావేశము ప్రారంభమయ్యే ముందుగా ఆ పని తప్పక జరగవచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాలలో గట్టిగా నమ్ముతున్నారు. పునర్నిర్మాణ మంత్రి అని ఒక కొత్త మంత్రిని నియమింపబోతారనీ, యుద్ధమంత్రి మండలిలో అతనికి గూడా ఒక స్థానం ముంటుందనీ, యుద్ధానంతర సమస్య లన్నిటిమీదా పూర్తిగా అతనికధికార ముంటుందనీ ఒక విషయజ్ఞుడు జోస్యము పలుకుతున్నాడు. యుద్ధకార్యాలయంలోని న్యాయోద్యోగులలో కొంతసవరింపూ, ప్రభుత్వ వర్గంనుంచి కనీసము ఇద్దరు సుప్రసిద్ధ వ్యక్తులను ఊడలాగడమూ యిరత మార్పులలో జరగవచ్చునని కూడ విశ్వసింపబడుతున్నది.

యుద్ధమంత్రియైన సర్ జేమ్స్ గ్రిగ్గను గురించిన విమర్శలు చాలా ఘాటుగా వినబడుతున్నాయి ఈ సందర్భంలో అతనిని మంత్రివర్గానికి సంబంధంలేని ఏదో ఒక ముఖ్యమైన 'వైట్ హాల్' ఉద్యోగానికి మార్చినా ఆశ్చర్యపడవలసిన అవసర మేమీ ఉండదు. ఈ మధ్యనే కామన్సుసభలో అతనిని పట్టుకొని క్వొంటిక్‌హాను చేసిన విమర్శ ఇంతా అంతా కాదు. అంత ఘాటైన విమర్శ కామన్సు సభలో ఇదివర కెప్పుడూ జరగలేదు.

ప్రజల ఆతృప్తికి బహుళంగా పాత్రుడయిన మరొకమంత్రివర్యుడు అమెరీ. అతడు ఇండియా మంత్రిపదవినుండి వెంటనే తొలగిపోవలెనంటూ వివిధ వర్గాలవారినుండి విజ్ఞప్తులు విశేషంగా వచ్చినాయి. బెంగాలు మాజీప్రధానియైన హక్కు గారిచేత బెంగాలు గవర్నరు బలవంతంగా రాజీనామా పెట్టించిన సంగతినిగురించి అమెరీపైన చాలా ఆగ్రహము ప్రబలియున్నది ప్రస్తుతపరిస్థితులలో అవసరపరిష్కారమార్గంగా అమెరీమంత్రి వెంటనే రాజీనామా పెట్టవలెనంటూ డెయిలీ వర్కరు చేసిన ప్రకటనను బలపరుస్తూ స్ట్రాబోల్గీ ప్రభువు నిన్నటిరోజున ఒకప్రకటనలో దేశంలోని క్షామపరిస్థితి భారతప్రభుత్వం వారి అసమర్థతనే వెల్లడిస్తున్న దనియు, రాజ్యాంగధోరణినిబట్టి దీనికంతా బాధ్యుడు ఇండియామంత్రి అమెరీయే అనియు కావున అతడు అగత్యంగా రాజీనామా పెట్టి వైదొలగిపోవుట మంచిదనియు విశదం చేసినారు.

భారతదేశ విభజనము

సర్ రామస్వామిమొదల్యారు భావములు

లండను, అక్టోబరు 26.—

యుద్ధమంత్రివర్గములో భారతప్రభుత్వ ప్రతినిధియగు సర్ రామస్వామిమొదల్యారు గారు 'భారతదేశము - నాల్గుస్వాతంత్ర్యములు' అను విషయమై బ్రాడ్‌కాస్టు ఉపన్యాసము గావించుచు భారతదేశమును ముందు విభజించుటకు గల అవకాశములను చర్చించిరి. ఈ చర్చలో పైమ్సు మాజీసంపాదకుడగు విక్‌హామ్‌స్టీడు, మాజీ పంజాబు, సం॥ రాజా గవర్నరగు హీయిట్ ప్రభువు, బి. బి. సి. హిందూస్థానీ సర్వీసు సంపాదకుడగు సర్ మాల్కమ్ డ్లాంగు, పార్లమెంటులో కాన్సర్వేటివ్ పార్టీ సభ్యుడగు కర్నెలు క్విం టెన్ హాగోగారలుపాల్గొనిరి

ఇండియా స్వతంత్రదేశమనియు, యుద్ధానంతరము బ్రిటనుకు గల స్వాతంత్ర్యము భారతదేశమునకుగూడ నుండునను ప్రాతిపదికపై చర్చజరిగెను.

స్వేచ్ఛపై నాధారపడియున్న ప్రజాప్రతినిధి, ప్రభుత్వము ను పొందవలసినచో, ప్రజలందరు ఒక్కనినాయకునికమైయుండుటవసరమనియు, భారతదేశములో నసేక మత సంఘములున్నవనియు కెప్టెన్ హాగుగారు సూచింపగా, భారతదేశములో నసేక మత సంఘములున్నను ప్రభుత్వవ్యవహారములు చాలా వరకు జాతిభేదములపై గాక, సైద్ధాంతిక, ఆర్థిక విషయములపై నాధారపడి యుండునని సర్ రామస్వామిగారు చెప్పిరి

ఇట్లయినచో మీరు మీ సమస్యను పరిష్కరించుకొన్నవారగుదురు అని హాగ్ గారనగా, సర్ రామస్వామిగారిట్లనిరి. "అప్పటికిని పార్లమెంటువారియెదటికివచ్చు కొన్ని సమస్యలకు మతవిభేదము లేకారణముగా నుండవచ్చును. అట్టి విషయములలో ఒకయేర్పాటు చేయవచ్చును. అది యేదన, మైనారటీలో నున్న వారిలో 2/3 వంతులు అంగీకరించినగాని ఒక సమస్యపై నిర్ణయము జరుగవీలు లేదని నిర్ణయింపవచ్చును. అప్పుడు దాని నంగీకరింపవలెనా, లేదా యను విషయము మైనారిటీ యిష్టముపై నాధారపడియుండును. ఇది ప్రజాప్రతినిధి ప్రభుత్వ సూత్రములకు అనుగుణముగాగూడ నుండును

తామందరు ఏకము కావలెనను భావము కంటె, విదేశీయ పరిపాలనా విధానమున తొలగింపవలెనను భావము యెక్కువగా భారతప్రజలను బంధించు నమూట నిజమని రామస్వామిమొదల్యారుగారు చెప్పిరి.

సింధురాష్ట్ర ముస్లింలీగు మాజీ కార్యదర్శి రాజీనామా

కరాచి, అక్టోబరు 25.—

సింధురాష్ట్ర ముస్లింలీగు మాజీకార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్ యం. యల్. ఏ గారు 15 వ తేదీనుండి ముస్లింలీగు సభ్యత్వానికి రాజీనామా నిచ్చినట్లు ప్రస్తుత కార్యదర్శి యూసఫ్ అబ్దుల్లా హారూను యం. యల్. ఏ గారికి ఒక లేఖ వ్రాశారనే వార్తను తంతిద్వారా వారు జిన్నాగారికి దెలిపిరి.

సర్కారురాయలసీమాంధ్రులమధ్య సంపూర్ణ సహకారం

రేడియోలో ఆంధ్రులకు జరుగుతున్న అన్యాయం

రాష్ట్రసరిహద్దులనిర్ణయం, ఆంధ్రచరిత్రప్రచురణ విషయమై కృషికి ప్రత్యేకకమిటీల ఏర్పాటు

ఆంధ్రమహాసభ రెండవరోజు సమావేశవివరాలు

(మా ప్రత్యేక ప్రతినిధి)

బళ్లారి, అక్టోబరు 26 —

ఆంధ్రమహాసభ రాత్రి 2 గంటలకు జయప్రదంగముగిసెను. నిన్నరాత్రి సభలో కలిగిన చిన్నగోల తప్ప యితర విషయములన్నీ సాఫీగా పరిష్కరింపబడినవి.

నేటి ఉదయం ప్రతినిధుల బసలన్నీ ఇంచుమించు ఖాళీ అయినవి. కార్యదర్శి ప్ర. వెం. సుబ్బరావుగారు ఆంధ్రపత్రికకు తెలిపినట్లుగ సభ సర్కారురాయలసీమ వారికి ఐక్యత సామరస్యములు పెంపొందుటకు పురాదులు వేసిన దని చెప్పవచ్చును. ప్రతినిధులు పలువురు హంపీశిథిలాలు చూడబోయిరి. సభలో ప్రదర్శింపబడిన నామరస్యం రాష్ట్రప్రతికూలవాదుల ప్రచారంలోని అసత్యతను బయలుపెట్టినది. సభలో ప్రతివిషయం చర్చలయందు రాయలసీమనాయకులే ముందంజవేసి పాల్గొనిరి. సత్వర ఆంధ్రరాష్ట్రస్థాపనయే తమకష్టాలన్నీ బాపుటకు సాధనమని రాయలసీమప్రజలు గుర్తించినట్లు సభా చర్చలు వెల్లడిచేసినవి. ఆయాదర్శము యీడేర్చుకొనుటకు సర్కారు ఆంధ్రుల కన్నవారేయెక్కువతొందరపడుచున్నారు. ఒక్కటింనమాత్రము అనుపడు చున్నదని చెప్పవచ్చును. ఆంధ్రరాష్ట్రోద్యమం ప్రారంభించి యిన్నేండ్లుగా పాటుబడిన గౌరవనీయులగు నాయకులు సభలో లేకపోయిన



ఆంధ్రమహాసభా సమావేశపు ఏర్పాటులను, కడుసమర్థతతో చేసిన వలంటీరుదళము.

మహాసభా సమావేశానికి వచ్చినవారికి స్నానపానాదులకు ప్రత్యేకముగా నిర్మింపబడిన "స్నానఘట్టము."

అనువిచారం తగుమాత్రంగా అనుపడుచుండెను. కాని సర్ విజయగారి అసమాన ఉత్సాహం, నేర్పు దానిని మరుగుపెట్టెను.

బహిరంగసమావేశములో తీర్మానాలపై చర్చ

నిన్నరాత్రి ఏడుగంటలకు తిరిగి సర్ విజయగారి అధ్యక్షతను ఆంధ్రమహాసభా సమావేశము జరిగింది. స్థాయిసంఘం తీర్మానాల చర్చకు చాలాకాలమును వినియోగించుకొన్నందున మహాసభ తిరిగి సమావేశమగుటకు కొంత ఆలస్యము అయినది

ప్రారంభం కాగానే శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరిగారు మద్రాస్ రేడియోవారి ప్రోగ్రాములలో ఆంధ్రులకు జరుగుతూవున్న అన్యాయాన్ని గురించి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించినారు.

తీర్మానాన్ని శ్రీ ముక్తేవి శ్రీరంగాచారిగారు బలపరిచినారు. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడినది.

"ఆంధ్రదేశమునందిలి పలు ప్రాంతముల నుండి తీవ్రమైన అసమ్మతులు తెలియచేయబడినప్పటికిని మద్రాసురేడియోప్రోగ్రాములలో ఆంధ్రభాషకు, ఆంధ్ర ఆర్టిస్టులకు ఎక్కువ అన్యాయము జరుగుచున్నదని ఈ సభ యభిప్రాయపడుచు, అందువిషయమై తగుచర్య దీసుకొనుటకు దివాన్ బహదూర్ కొమ్మరెడ్డి సత్యనారాయణమూర్తి, పాలపల్లి రామకృష్ణయ్య, ద్వారం వెంకటస్వామి నాయుడు, పర్వతనేని వీరయ్యచౌదరిగార్లు గల ఒక ఉపసంఘము నియమించడమైనది"

ఆంధ్ర చరిత్ర

ఆంధ్రుల చరిత్రను వ్రాయించుటకు విశాఖపట్టణంలో జరిగిన ఆంధ్రమహాసభ గావించిన తీర్మానమును ఆచరణలో పెట్టించుటకు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షులుగను, శ్రీ మారేమండ రామారావు కార్యదర్శిగనూ, మరి అయిదుగురు సభ్యులనూ గల ఒక ఉపసంఘమును నియమించుచూ మహాసభవారొక తీర్మానమును గావించిరి.

సరిహద్దుల నిర్ణయ ఉపసంఘము

ఆంధ్రరాష్ట్రస్థాపనమునకు వీలు కలుగచేయుటకు భవిష్యదాంధ్రరాష్ట్ర సరిహద్దుల నిర్ణయ మవసరముగనుక, ఆంధ్రజనాభాను గురించిన లెక్కలను సేకరించుటకూ, ఇతరసాక్ష్యమును తయారు చేయుటకూ, భాషాప్రయుక్తరాష్ట్ర స్థాపనా సిద్ధాంతము ననుసరించి సరిహద్దుల నిర్ణయించుటకూ, సర్ ముత్తా వెంకటసుబ్బారావుగారు, బులుసు సాంబమూర్తిగారు, శ్రీ బొబ్బిలి రాజాగారు, గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు, కె. కోటిరెడ్డిగారూ గల ఒక ఉపసంఘమును నియమించుచూ తీర్మానించబడెను.

(4..వ పేజి చూడుడు)

ఇండియాలో సరిక్రొత్త ప్రయత్నం

వెంటనే స్వపరిపాలన ఇవ్వాలి

వేవెల్ ప్రభువుకు అబ్జర్వర్ పత్రిక సూచనలు

లండను, అక్టోబరు 24:—

'అబ్జర్వరు' పత్రిక నేటి సంపాదకీయములో ఇండియా రాజప్రతినిధి వావెల్ ప్రభువుకు ఈదిగువ సూచనలు చేసినది.

"వావెల్ ప్రభువు ఇండియా చరిత్రలోనే అసాధారణమైనటువంటి పరిస్థితులలో రాజప్రతినిధి గద్దెనెక్కినాడు. ఆయన ప్రస్తుతము వెంటనే నిర్వహింపవలసిన పనులు చాల వున్నవి. బ్రిటిషు ప్రభుత్వంవారితో అవసరము పెట్టుకోకుండా ఆయన స్వతంత్రముగా మెలగవలసిన తరుణమిది. ఏదో విధముగా పరిపాలన సాగించుచున్నానంటే సాగించుచున్నానని కూరుచున్న లాభము లేదు. తానే స్వతంత్రముగా స్వేచ్ఛగా పరిపాలన సాగించవైనా సాగించవలయును, లేదా, తన బాధ్యతాచక్రమునకులోబడి భారతీయులే పరిపాలనసాగించునట్లయినను ధైర్యముగా చేయవలెను. ఇండియాను సురక్షితముగా చేయుట ఆయన బాధ్యతలలో ప్రధానమైనది. ఈ సంగతి ఆయన బాగుగా ఎరుగును. ఇండుకు ఆయన వెంటనే భారతీయులకు స్వాతంత్ర్యమును, ఆత్మగౌరవమును, స్వపరిపాలనను తప్పనిసరిగా ఇవ్వవలసియున్నది. దారిద్ర్యధ్వంసనమునకు భారతీయుల స్వపరిపాలన కన్న గత్యంతరము కానరాదు. గట్టి పిడికిలే పట్టునో, స్నేహరీతిగా చేతులే చాచునో ఆయన ఇచ్ఛాధీనమై యున్నది.

ఇప్పుడు వావెల్ ప్రభువు 'బలవంతుని' పరిపాలనతో లొంగదీసుకొని పరిపాలించిన అతని గట్టితనమునకును, అతని కార్యసాధనలకును అతనిపైన స్తోత్రములు కురియవచ్చును. ప్రస్తుతమున్న అలసత్వముకన్న అదికూడ ఒక విధముగా మేలే. కాని, ఇప్పటికిని సామ్రాజ్యతత్వమును గట్టిపరచుకొనుటకే భారతీయవిభేదములను ఉపయోగించుచున్నందుకు ఆయనపైన పాశ్చాత్యదేశములనుండియు, ప్రాచ్యదేశములనుండియు కూడ నిందలు వచ్చి పడకతప్పవు. ఇండియాసమస్య ఇప్పుడు ఒక బ్రిటిష్ సామ్రాజ్యసమస్య మాత్రమే కాదు, అది ప్రపంచసమస్య. సమష్టిబాధ్యతారూపమైన పద్ధతిలో ఇండియాకు స్వాతంత్ర్య మిచ్చితీరవలెనని బ్రిటనులోను, ఇతరత్రకూడ ప్రజలందరును గట్టిగా వాంఛించుచున్నారు. గాంధీజిన్నాగార్లు ఒకటిగా కలవనిండు, కలవకపోనిండు, దానితో నిమిత్తము లేకయే ఒక కొత్త ప్రయత్నమునకు ఆయన పూనుకొనవలెను. ఇండియాలోని ప్రజావాంఛితములను తీర్చి, వారి కొరతలను, బాధలను మాన్పుటకు ఒక నికర

(2 పేజి చూడుడు)

గాంధి మానవోత్తముడు

అమెరికా రచయితప్రశంస

బొంబాయి, అక్టోబరు 24 —

కార్లవాన్ వేగాండుగారు ప్రాచ్యరాజ్యస్వవహార విషయములలో చాలా నిపుణుడు, చిరకాలానుభవం గల ప్రతికాపిలేఖరి 69 సంవత్సరముల వయస్సుగలవాడు. ఈస్టుసార్టున్ వార్తాపత్రికలకు వారు ప్రధాన విలేఖరిగా నున్నారు. అసోసియేటెడు ప్రెస్సుప్రతినిధితో వారిట్లు చెప్పిరి ఆసియాఖండతూర్పుభాగమునకంతకు జపానుగాని చైనాగాని నాయకత్వము వహింపదు భారతదేశమే నాయకత్వం వహించును జపానువారికి బుద్ధిచురుకుగా ఉండును. గాని వారికి లోతైన తత్వపరిశీలన లేదు. చైనావారి చిత్తప్రవృత్తి చాలా దీర్ఘజిజ్ఞాస చేయగలదుగాని వారి బుద్ధి మందగతిలో నుండును. భారతీయుల బుద్ధిబలము చాలా గాఢమైనది, చురుకైనది. చైనావారికి శ్రౌతికవ్యాసంగములు ఎక్కువ. భారతీయులకు గల ఆధ్యాత్మిక చిత్తప్రవృత్తి వారికి పెన్నిధివంటిది ప్రపంచవిజ్ఞానమున కంతకును భారతదేశం గొప్ప జ్ఞానోపదేశములను సమర్పించియున్నది. గాంధీమహాత్ముడు నాకు స్వయంగా తెలిసిన చిరపరిచితుడు, ఆధునిక ప్రపంచంలో మానవులందరిలోను ఆయన మహాపురుషుడు, అందరికన్న అగ్రగణ్యుడు.

సౌందర్యము



మైసూరు చందనసబ్బు ఎన్నో సౌందర్యసమస్యలను పరిష్కరించింది. సుప్రసిద్ధమగు మైసూరు చందనతైల పరిమళ యుతమైన యీ మంచినబ్బును వాడుచు ముద్దులొలుకుతూ వుండడం చాల సులభం.

మైసూరు చందనసబ్బు

తిరిగి రాజీసంప్రతింపులు ప్రారంభించాలి

వేవెల్ ప్రభువు ప్రయత్నించకతప్పదు

ఆంధ్రమహాసభలో రాజకీయతీర్మానంపై శ్రీ రామారావుగారి ఉపన్యాసం

బళ్లారి, అక్టోబరు 25 —

25-వ ఆంధ్రమహాసభ బహిరంగసమావేశము నేటి ఉదయము తిరిగి సర్ విజయానందగజపతిగారి యధ్యక్షతను ప్రారంభమైనప్పుడు రాజకీయప్రతిష్టంభనమును తొలగించు విషయము నేషనల్ హెరల్డు పత్రికాసంపాదకులగు శ్రీ కోటంరాజు రామారావుపంతులుగారు తీర్మానమును ప్రతిపాదించుచు ఇట్లు చెప్పిరి — (తీర్మానము నిన్నటిసంచికలో ప్రకటింపబడినది.)

"యుద్ధప్రయత్నమునకు తోడ్పడుటకు పూర్వము కాంగ్రెసు, ఇతర గొప్ప రాజకీయసంస్థలు కోరగల మరతులే యిప్పుడు తీర్మానములో నిర్దేశింపబడినవి ప్రస్తుత స్థితిగతులలో చెరసాలలలోనున్న నాయకులతో రాయబారములు ప్రారంభించుట సాధ్యముకాదు ఈ పదునాల్గు నెలలలో జరిగిన సంఘటనల వలన యిరుపక్షములవారికిని వైమనస్యము హెచ్చుటచే యిప్పుడు ఒడంబడిక జరుగవలెనన్న మిత్రభావము, అనుకూల భావము ఏర్పడుటవసరము. బ్రిటిషువారు వ్యవహరింపదగిన పార్టీ దేశములో ఒక్కటే కలదనుట నిశ్చయము అది కాంగ్రెసు. దేశమునందలి గొప్పపార్టీలలో రెండవదియగు ముస్లిమ్‌లీగు తీర్మానమునందలిమరతులను యెట్లు ప్రతిఘటింపవీలునో నాకు బోధపడకున్నది. బ్రిటిషువారికిని కాంగ్రెసుకును ఒడంబడిక కుదురవలసినచో సాంఘికసమస్య మొదట పరిష్కారము కావలెనని బ్రిటిషురాజకీయవేత్తలు పలుమారు చిలుకపలుకులవలె పలుకుటవల్ల చాలా అనర్థము కలిగినది వారి వైఖరి అనాదరణీయమనిగూడ స్పష్టమైనది. ఈ కారణము చేత ఈ వైఖరిని తొలగ మార్చుకొనెదమని బహిరంగముగా వారు ప్రకటన చేయవలెను.

అట్లాంటిక్ ఛార్టరు

అట్లాంటిక్ ఛార్టరు, నాల్గు స్వాతంత్ర్యములు వంటనే భారతదేశమునకును, ఇతర అస్వతంత్రజాతులకును సంపూర్ణముగా వర్తించునని ప్రకటించి, తద్వారా యుద్ధాశయములను పునర్నిర్మించుట కేవలము సమయానుకూలమాత్రమే గాక అవసరముగూడను. సామ్రాజ్యతత్త్వవాదుల వైఖరిని ప్రతిఘటించి కమ్మచేయుట కిదియెంతయు అవసరము.

జాతీయప్రభుత్వము

బ్రిటిషువారు భారత రాజకీయపక్షముల వారితో మరల రాయబారములు జరుపవలసినచో సర్ స్టాఫర్డ్‌క్రిప్సుగారు హఠాత్తుగా వెళ్లిపోయినప్పుడవి యెచ్చట ఆగెనో అచ్చటినుండి వానిని ప్రారంభింపవలెననుట స్పష్టము. పెద్దమనుష్యుల ఒడంబడికద్వారా రాష్ట్రీయగవర్నరులు తమ అధికారములలో కొన్నిటిని వదలుకొని వానిని కాంగ్రెసువారి పరము చేయ వీలునచో రాజప్రతినిధిగూడ తన అధికారమును జాతీయప్రభుత్వవశ

(4 వ పేజి చూడుడు)

సదా ఆనందము!

మీ బిడ్డ ఆరోగ్యం విషయంలో మీ రేమాత్రమూ అశ్రద్ధ చేయద్దు. జీర్ణశయంలో అస్వస్థత కలిగినప్పుడు, పండ్లురావటం ప్రారంభం అయినప్పుడు చిట్టికు అలంబిక్ గ్రైప్ వాటర్ నియ్యాలి.

అలంబిక్ గ్రైప్ వాటర్ పిల్లలకు కలిగే కడుపుబ్బరం, పసరు, కడుపుపుబ్బు మొదలైన అస్వస్థతలను వెంటనే నివారించే ప్రధాన ఔషధం. ఇంట్లో ఎల్లప్పుడూ ఒక బుడ్డి నుంచుకోవాలి.

కెమిస్టులందరివద్ద దొరుకుతుంది.

గ్రైప్ వాటర్

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ లిమిటెడ్. బరోడా.

అమ్మకము

ఒక లంకాషైర్ బాయిలర్ 20×6
ఒక సింగిల్ సిలిండర్ ఇంజను 24 N. H P. ఒక పోర్టబుల్ ఇంజను 16 N. H. P. అమ్మబడును. వివరములకు:—
KRISHNA MILLS, ADONI.

కావలెను

ఐ. ఏ. ఎం. సి. కి మగనర్సులుగా (వి. సి. ఓస్) పనిచేయుటకు, 45 సం॥లోపు వయస్సుగల, యింగ్లీషు తెలిసిన రిజిష్టర్డు మగ నర్సులు కావలెను. జీతము రు 135/లు భోజనము, దుస్తులు, వసతి, ఉచితము దినుస్థలములలో మీకు సమీపమునగల టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసుకు దరఖాస్తులు పంపుకొనుడు.
(1) మద్రాసు, (2) బెంగుళూరు, (3) కోయంబత్తూరు, (4) తిరుచునాపల్లి (5) తిరువేంద్రం, (6) బెజవాడ లేక యెర్నాకులం.

నోటీసు

మద్రాసు సిటీ సివిల్ కోర్టు
ఒ. ఎస్. నెం. 163 ఆఫ్ 1943
వాదులు:—చక్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్లు అను పేరు, స్టయిలు క్రింద వ్యాపారము సాగించుచున్న మోతీ మహల్ థియేటర్సు లిమిటెడ్.
ప్రతివాది:—పి. రామకృష్ణమూర్తి, ప్రొప్రయిటరు, రఘునాథ్ టాకీ డిస్ట్రిబ్యూటర్సు, పలస.
ఇందు మూలమున తెలియజేయునదేమనగా, రూ. 1579-18-0 రాబట్టకొనుటకు ప్రతివాదిపై దాఖలుచేసిన యీ దావా ది 3-11-1943 తేదీన అడిషనల్ సిటీ సివిల్ జడ్జిగారి సమక్షమున తుదివిచారణకు వాయిదా వేయబడినది. ప్రతివాది ఆరోజు కోర్టులో హాజరుకానిపక్షమున యీ దావా అతనిపరోక్షమున డిక్రీ చేయబడును.
నెం. 2, లింగిచెట్టి వీధి, 3-11-43 మద్రాసు | సుందరరాజన్ & శివస్వామి వాదులతరపు అడ్వకేట్లు.

కుష్ఠు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

అధిక్షేప
చూపులకు అందమూ, ధారణ యోగ్యత, మన్నిక, గట్టితనమూ
సౌందర్యమును పెంపొందించుటలో సాటిలేని
అరవింద
షర్టింగులు
అమ్మేటివారు
మంచి వస్త్రములు కొనగలందులకు ఈ మార్కు గమనించండి
అరవింద మిల్సు లిమిటెడ్
అహమ్మదాబాదు
AV. 4

సవామేహం, మేహ పొడలకు
పాలసుగంధితైలం
సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, క్రిళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రాయుధం.
20 తోలి డబ్బి రు 1-12-0. వి. పి. రు 0-9-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆశ్వయుజబు॥ చతుర్దశి 1943 సం॥ అక్టోబరు 27 బుధవారం
బు॥ చతు పూర్తి హస్త రా 10-15 శేష
శ్రేష్ఠం ఉ 7-15 కు వరక చతుర్దశి తైలాభ్యంగనం.
బు॥ అమా॥ అక్టోబరు 28 గురువారం
గు॥ చతు ఉ 7.40 చిత్త రా 11-26 శేష
శ్రేష్ఠం ఉ 9-20 కు దీపావళి అమావాస్య.

ఆంధ్రపత్రిక
స్వభాను సం॥ ఆశ్వయుజబు॥ త్రయో॥
మంగళవారము

శాస్త్రిగారి విజ్ఞప్తి

బ్రిటను, భారతదేశముల భావి భాగ్యోదయానికి, ఈ రెండు దేశాల మధ్యా సన్నిహిత సంబంధం అవసరమని విశ్వసించేవారిలో రైతు ఆనరబుల్ వి. యస్. శ్రీనివాస శాస్త్రిగారొకరు. పరమవిరోధులు కూడా శ్రీ శాస్త్రిగారిని అతివాదులుగా శంకించటానికి వీలులేదు. వ్యక్తిపరంగా గాంధి మహాత్ముని యెడల గౌరవమున్నప్పటికీ, కాంగ్రెసు విధానంతో వీరెన్నడూ ఏకీభవించినవారు కారు. అట్టి మితవాదనాయక శిఖామణులైన శ్రీ శ్రీనివాసశాస్త్రిగారు, భారత కార్యదర్శి ఎమెరీకి, నూతన రాజప్రతినిధి వేవెలుప్రభువుకూ, కారాగార బద్ధుడై వున్న గాంధిమహాత్మునికీ వ్రాసిన బహిరంగలేఖలలో భారతదేశంయొక్క ప్రకృతదైన్య స్థితివల్ల తమ పరితప్తహృదయాన్ని చక్కగా వ్యక్తంచేశారు. పగసాధించుట ధీరోదాత్తలక్షణం కాదనీ, పవిత్ర భారతావని ఎదురొమ్మున ఇనుప చీలలు నాటవద్దనీ, భారత ప్రతిష్టంభనాన్ని పరిష్కరించేందుకు నూతన రాజప్రతినిధి చేతులు ముందుగ కట్టివేయకుడనీ, ఎమెరీగారికి విజ్ఞప్తి చేశారు. వైస్రాజప్రతినిధి వేవెలప్రభువు నుద్దేశించి వ్రాస్తూ, అధికారుల సలహాలకు అడుగుదాటక సంప్రదాయాన్ని భేదించి, దేశభక్తులనూ దేశసేవాతత్పరులనూ సైదోడుబుగా గైకొనవలసిందని విన్నవించారు. ప్రస్తుతం దేశానికి దాపురమైన అరిష్టం తొలగిపోవలనంటే 93 వ శిక్షను రూపేణా చెలరేగుతున్న నిరంకుశ పరిపాలనా విధానం అంతరించి, ప్రజాప్రభుత్వం పునరుద్ధరించబడవలెననీ, మధ్యవర్తి పరిష్కారం ద్వారా సాంఘిక సమస్య చిక్కువీడి పోగలదనీ, ఈ ఘనకార్యాలను సాధించి ప్రతిలేని ప్రతిష్ఠను పొందవలసిందనీ రాజప్రతినిధిని హెచ్చరించారు. గాంధి మహాత్ము నుద్దేశించి శ్రీ శాస్త్రిగారు వెల్లడించిన భావాలు ఉత్తమ కావ్యంగా జమకట్టతగినవి. హాల్స్టు వార్తాపత్రికల ప్రాచ్య విలేఖరి కారల్ వాన్ వీగెండ్ అనే విదేశీయుడు సైతం 'ప్రస్తుత ప్రపంచంలో గాంధిమహాత్ముడే ఉత్తమోత్తముడు' అని ప్రస్తుతించాడు. అట్టి యెడ, మహాత్ముని ఆధ్యాత్మిక సంపదను గూర్చి శ్రీ శ్రీనివాసశాస్త్రిగారాడిన మాటలు అతిశయోక్తిగ పరిగణించనక్కరలేదు. కాని, మహాత్ముడు తలపెట్టిన ఉద్యమం ఫలించలేదనీ, మహాత్ముడా సంగతిని అంగీకరించవలసినదనీ, కారాగారం నుంచి విడుదలకాగోరిన మహాత్ముని కది అసాధ్యం కాదనీ శ్రీ శాస్త్రిగారు సూచిస్తున్నారు. ఈ మాటలవల్ల శ్రీనివాసశాస్త్రిగారు గాంధి మహాత్మునకు గాని కాంగ్రెసు నాయకులకు గాని న్యాయం కలిగించడం లేదు. మహాత్ముడు సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించకపూర్వమే గాంధిపనీ ప్రముఖ నాయకులనూ ప్రభుత్వం నిర్బంధించనన్న విషయం జగత్ప్రసిద్ధం. నాయకుల నిర్బంధానంతరం దేశంలో చెలరేగిన అల్లరులకూ కాంగ్రెసుకూ ముడిపెట్టడానికై ప్రభుత్వంవారు ఎన్నెన్ని పాట్లు పడినప్పటికీ ప్రపంచాన్ని నమ్మించలేక పోయిన మాట విశ్వవిఖ్యాతం. 1942 ఆగస్టులో జరిగిన అల్లరులకు కాంగ్రెసువారెంత వరకు బాధ్యులైనదీ నిష్పాక్షికమైన స్వతంత్రవిచారణను నెలకొల్పవలెనని సర్ సప్రూ, జయకరు ప్రభృతులు కోరిన కోరికను సైతం ప్రభుత్వంవారు మన్నించలేదన్న విషయం శ్రీ శ్రీనివాసశాస్త్రిగారెరుగనిది కాదు. అల్లరులకు కాంగ్రెసువారే కారకులనీ రుజువు చేయగలిగినయెడల ప్రభుత్వం స్వతంత్రవిచారణకు జంకవలసిన వనేమి? మహాత్ముడు ఉద్యమాన్నే ఉపక్రమించనప్పుడు ఆ వుద్యమం విఫలమైందని అంగీకరించడం ఏ విధంగా పొసగుతుంది?

ఇంతకూ, ప్రస్తుత ప్రతిష్టంభనానికి పైకెన్నిసాకులు ప్రకటించినా, పరిష్కార సాధనం ప్రభుత్వంవారి చేతులలోనేవుంది. బ్రిటిషుప్రభుత్వం నిక్కపటంగా ప్రవర్తించదలచినట్లయితే, పరిష్కారానికి అడ్డు అనేదేవుండదు. బ్రిటిషురాజ్యాంగ వేత్తల చిత్తశుద్ధిమీదా, నూతన రాజప్రతినిధి వేవెలుప్రభువుయొక్క రాజ్యాంగ దక్షతమీదా ఇదెక్కువ ఆధారపడి వుంటుంది.

త్రిరాజ్యసంభాషణలు

స్టాలిన్, హాల్ సమావేశం

మాస్కో, అక్టోబరు 25:—
మార్షలు స్టాలిన్ గారు అమెరికా కార్యదర్శి కార్డెల్ హాల్ గారిని సోమవారం మధ్యాహ్నం కలిసికొని మాట్లాడిరి. సోవియటు విదేశాంగమంత్రి యం. మాలటోవ్ గారు అమెరికా రాయబారి అవెరెల్ హారిమన్ గార్లు హాజరుగనుండిరి. అధ్యక్షుడు రూజువెల్టునుండి స్టాలిన్‌గారికి యేలాటి లేఖను గాని అమెరికా కార్యదర్శి తేలేదని తెలుస్తున్నది.

సంభాషణల ధోరణి

రాయిటరు విలేఖరి మాస్కోనుండి యిట్లు తెలుపుచున్నాడు:—
ముగ్గురు మిత్రరాజకీయవేత్తలును, నిపుణులును తమకార్యమును వారంరోజులుగా ఏకదీక్షతో నిర్వహిస్తున్నారు. ముగ్గురు రాజకీయవేత్తలు ఏకాభిప్రాయానికి వచ్చే సూత్రాల విషయమై చిత్తు ఒడంబడికలు వ్రాయవలసిన ఘట్టమున సంభాషణ లిపుడు సాగుచున్నవి. ఆయాపక్షముల నిపుణులు కలసి వాటిని తయారుచేయుటకు పూనుచున్నారు.
సంభాషణలు ప్రారంభమయ్యే ఒకగంటలో గాఫలహారానికి గాను సభ్యులు కొద్దిగా విరామం సహజంగా తీసుకుంటున్నారు. ఆ సమయమున త్రైరాజ్య ప్రతినిధులు యిష్టాగోష్ఠిగా కొన్ని సమస్యలగూర్చి చర్చించుకొనుచున్నారు.
ఈడెనుగారు నేడు బెల్జియము, జెకోస్లావకియా, పర్షియా, యుగోస్లావియా ప్రతినిధులకు బ్రిటిషు రాయబార కార్యాలయమున విందొసగిరి.
రష్యా యొసగిన స్వాగతము పట్లను, అంతవరకు జరిగిన సంభాషణల ఫలితము గూర్చియు ఈడెనుగారు సంతృప్తి తెలిపినట్లు యిద్దరు రాయబారులు తరువాత చెప్పిరి.
ఆస్ట్రేలియా కెనడా వంటి సామ్రాజ్య దేశాల ప్రతినిధులకు సంభాషణ వివరాలు తెలుపబడుచున్నవి.

జోసెఫ్ డేవిస్ అభిప్రాయము

త్రైరాజ్యప్రతినిధుల సంభాషణలు జయప్రదము కావలెనంటే సంభాషణలలో పాల్గొనే రాజ్యాలమధ్య ఐక్యత అవశ్యకమనియు, శత్రువు మనలో చీలికలు కలిగించి సమావేశముయొక్క ప్రయోజనమును భగ్నపరుచుటకు యత్నించుచున్నాడనియు, దూరదృష్టిలేక అనవసరమైనవిమర్శలు చేసేవారు మనకు అపకారమొనరించే వారగుదురనియు, వెనుక మాస్కోలో అమెరికను రాయబారిగానుండిన జోసెఫ్ గారీవాళ్ళ రాత్రి ప్రసంగిస్తూ చెప్పిరి.

నీప్రోపెట్రోస్కు రష్యను వశమైనది

క్రివాయిరోగు కొలదిగంటలలో వశమగును

మాస్కో, అక్టోబరు 25:—
నీప్రోపెట్రోస్కు నగరము రష్యను సేనల వశమైనది. దానిప్రక్కనున్న నీప్రోజెర్జింస్కు అను పట్టణమునూ కామెంస్కాయా అను పట్టణమునూ కూడా రష్యనులచే ఆక్రమింపబడెను.
రష్యా దక్షిణభాగంలో నీపరునది వంపు తిరిగినచోట నీప్రోపెట్రోస్కు నగరం కలదు. నీప్రోపెట్రోస్కుకును జాపోరోజ్జీకును మధ్య నీపరునదికి బ్రహ్మాండమైన ఆనకట్ట యొకటికలదు. ఇచటి ఆనకట్టమీద నుండి పడునట్టి జలప్రవాహమువల్ల విద్యుచ్ఛక్తి అపారముగా తయారుచేయబడుచున్నది. రష్యా దక్షిణప్రాంతంలో ఉన్న ఫ్యాక్టరీల కన్నింటికి యీ విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడుచున్నది. నీప్రోపెట్రోస్కునగరం 1941 సం॥ ఆగస్టుమాసంలో రష్యనులు 2 వారాలు పోరాడినపిమ్మట ఖాళీచేసిరి. అచటనున్న యంత్రాలయములలోని యంత్రములనన్నింటిని రష్యనులే మరొకప్రదేశానికి అప్పుడు చేర్చిరి. 1941 సం॥లో అక్కడ 21 ఉక్కుఫ్యాక్టరీలు ఉండెను. ఇంకొక 30 ఫ్యాక్టరీలు ఆ నగర పరిసరములలో కలవు. రష్యాదేశం మొత్తం మీద యావత్తు ఉక్కుఫ్యాక్టరీలలో ఎంతో ఇనుము పోతపోయబడి తయారగుచున్నదో అందులో మూడోవంతు యీనీప్రోపెట్రోస్కు ఫ్యాక్టరీలలో తయారగుచున్నది. గోహా పరిశ్రమపరిశోధనలన్నియు యీపట్టణములోనే రష్యనుశాస్త్రజ్ఞులు జరుపుచున్నారు. నీప్రోపెట్రోస్కునగరమును జర్మనులు అనేకమాసములనుండియు దుర్గశ్రేణుల నిర్మించి బందోబస్తు చేసికొనుచుండిరి.
నీప్రోపెట్రోస్కుకు ఆగ్నేయంగా ఉన్న (1) కాయడాకి (2) లాట్సుకామెంకా అను పట్టణములను రష్యనులు ఆక్రమించి నీప్రోపెట్రోస్కుమీదకు దండెత్తిరి. నీప్రోపెట్రోస్కుకు పడమటివైపు నుంచి వచ్చిన రష్యనుసేన (1) సుకచెర్కాడీవ్కా, (2) డీవ్కా అను పట్టణములను ఆక్రమించి రెండవవైపునుంచి నీప్రోపెట్రోస్కును ముట్టడించెను. రెండు వైపులనుండి వచ్చిన రష్యనుసేనల ధాటికి ఆగలేక జర్మనులు పారిపోయిరి. రష్యనుసేనలు (1) చెర్నోగ్రాడు (2) మిత్రోవ్కా అను పట్టణములను కూడా ఆక్రమించెను.

క్రివాయిరోగువశకనం నబిపాదించుమున్నది

మెలిటోపోలునుంచి క్రివాయిరోగుకు రష్యనుసేనలు అతివేగంగా పరువెత్తుచున్నవి. ఇచట జరిగెడి పోరాటంలో జర్మనులకు చాలాసేన హతమగుచున్నది. క్రివాయిరోగు కొలది గంటలలోనే రష్యనుల వశమగుటకు సిద్ధముగా నున్నది. నికోపోలుకును జాపోరోజ్జీకును మధ్యనున్న ప్రాంతం యావత్తూ జర్మనులు ఖాళీచేయవలసియున్నారు. అందుకొరకై రష్యనుసేనలను అరికట్టుటకై క్రివాయిరోగువద్ద జర్మనులు పోరాడుచున్నారు. క్రివాయిరోగు రష్యనులవశమైనతోడనే నికలాయేవునుంచి ఒడెస్సాకుపోవు రహస్త రష్యనుల వశము కాగలదు. క్రివాయిరోగుకు 7 మైళ్ళ దూరములోనున్న లూజోవాట్కా రష్యనుల వశమై యున్నందున అచటినుండి రష్యనులు క్రివాయిరోగుమీదకు పోవుచున్నారు.
డోనెట్స్కియా రైల్వేజంక్షనుమీదకు కూడా రష్యనుసేన పోవుచున్నది. నాపెంకా-నికోలాయేవు రైలుమార్గమున్నూ ఆ రైలుజంక్షనువద్ద కలియుచున్నవి.
క్రివాయిరోగు రైల్వే జంక్షనుమీదకు రష్యను ఫిరంగిగుండ్లు పడుచున్నవి. నగరపు ఉత్తరభాగంలో జర్మనులు పట్టుదలగా నిలువబడి పోరాడుచున్నారు. రష్యనువిమానాలు పైనుండి తీవ్రంగా బాంబువేసి క్రింద నున్న జర్మనుసేనలలో మరింత సంక్షోభం కలగజేయుచున్నవి. మెలిటోపోలుకు పడమరగా ఇంకను జర్మనులు తమశక్తి కొలది పోరాడుచునే యున్నారు.
మెలిటోపోలుకు కొలదిమైళ్లు నైరృతిగా జర్మనుసేన వెనుకకు మరలవలసివచ్చె నని జర్మనువార్తాసంఘ పైనికవిలేఖరి కర్నులు ఎర్నెస్టు వాన్ హాయరు నేడు సోమవారం రాత్రి ప్రకటించెను.

ఉత్తరరంగం

రష్యా ఉత్తరభాగంలో రెకిట్సాకు దక్షిణంగా రష్యనులు నీపరునదిని దాటి నదికి ఎదురుగా నది కుడియొడ్డువెంట పోవుచున్నారు. ఇచట జర్మనులు చాలాటాంకులతో విమానాలతో ఎదిరించి పోరాడుచున్నారు.

జర్మను నష్టం

అక్టోబరు 24 తేదీని రష్యాలోని అన్ని రంగములలోను 105 జర్మనుటాంకులు 109 జర్మనువిమానాలు నాశనమైనవి.
బాల్టిక్కుసముద్రంలో 6 వేల టన్నుల జర్మనువాణిజ్యనౌకదానిని రష్యను విమానాలు ముంచివేసెను.

స్పారానైజ్ మిత్రవశమైనది

వెనాఫ్రోవైపుకు అమెరికనుసేన పురోగమనం

అల్జీర్సు, అక్టోబరు 25:—
అమెరికను పంచమసైన్యం స్పారానైజ్ అనే పట్టణమును ఆక్రమించెను. ఇది నేపిల్సునుండి రోముకుపోయే రైలుమార్గంమీద ఉన్నది. కాపువాకున్నూ వాల్టర్నోనదికిన్ని 8 మైళ్లు వాయవ్యంగా ఉన్నది.
స్పారానైజ్‌కుతూర్పుగా పిగ్నాటాలో కలదు. పిగ్నాటాలో ప్రాంతంలో జర్మనుల ఎదురుదాడులను అమెరికను సైన్యం అడ్డుచు పోరాడుచున్నది. నిన్న పిగ్నాటాలో ప్రాంతంలో జర్మనులు 5 సార్లు ఎదురుదాడులు సల్పిరి. కాని తిరిగి వెనుకకు తరిమివేయబడిరి.
స్పారానైజ్ అను పట్టణము కోస్తానుండి 18 మైళ్లు దూరంలో ఉన్నది. మాంద్రాగోను కొల్వువెంట ప్రస్తుతం జర్మను సేనలు కలవు. ఈ కొల్వుకు 5 మైళ్లు ఉత్తరముగా స్పారానైజ్ కలదు. స్పారానైజ్‌కు పడమరగా యీ కొల్వువద్ద జర్మను సేనలు కలవు. ఇచట బ్రిటిషుసేనను జర్మనుసేనలు అడ్డగించుచున్నవి. ఆకొల్వు వెంట బ్రిటిషుసేనలు మెల్లమెల్లగా ఎగువకు పోవుచున్నవి.
అమెరికనుసేన స్పారానైజ్‌కు ఇంకా ఉత్తరముగాకూడా పోవుచున్నది. జర్మను సేనను ఎగువనుంచి ఆవరించి అరికట్టుటకు యత్నించుచున్నది. నేటిరాత్రి అమెరికను సేన స్పారానైజ్‌కు 5 మైళ్లు ఉత్తరంగా నుండుకు పోయెను. జర్మనుసేన యీ విధంగా పరివేష్టింపబడియెడల, అచటినుండి జర్మనుసేన ఖాళీచేసి వెడలిపోవచ్చును.
వెనాఫ్రో అను పట్టణముద్దద జర్మనుసేన స్థావరమేర్పరచుకొనియున్నది. అది పర్వతప్రాంతం. మిత్రసేనల మకొనుకు 2 మైళ్లు దిగువగా జర్మనుసేనలు కలవు. ఈ రెండు సేనలకు మధ్య చాలా యెత్తైన వికటపైవకొండచరియలు కలవు.

బ్రిటిషుసేన పురోగమనం

టిగ్నోనదిని బ్రిటిషు అష్టమసైన్యంవారు అచట కొన్ని రేవుస్థలములను కట్టుదిట్టము చేసికొనుచున్నది. అటుపిమ్మట 10 వేల అడుగుల ఎత్తుగల 6 పర్వతముల వరుసలు కలవు. వాటిని బ్రిటిషుసైన్యం దాటవలసియున్నది.
కోస్తానెంట అంకోనాకుపోయే రైలు మార్గంమీద 17 భాగాలుగల పెద్దవంతెన ట్రిగోనదిమీదకలదు. యీ వంతెనను జర్మనులు పూర్తిగా ధ్వంసంచేసిరి.
కాంపోబాసో ప్రాంతంలో జర్మనుల ఎదురుదాడి జరుపుచున్నారు. కొండప్రాంతములలో ఒక్కొక్క గ్రామమునకై జర్మనులు బ్రిటిషుసేనలు పోరాడుచున్నవి. అగ్రామము కొన్నిగంటలకాలం జర్మనులవశమై తిరిగి బ్రిటిషువశమగుచున్నది ఈవిధంగా అనేకసార్లు చేతులు మారుచున్నది.

సర్ జాన్ హెర్బర్టుగారి ఆరోగ్యం

కలకత్తా, అక్టోబరు 25:—
ప్రభుత్వభవనంనుండి యీ దినం వెలువడిన ప్రకటన ఇట్లు తెలుపుచున్నది:—
ఆగస్టు 29 వ తేదీనుండి జబ్బుపడి బెంగాలు గవర్నరుపదవికి యిటీవల రాజీనామా నిచ్చిన సర్ జాన్ హెర్బర్టుగారికి గత ఆదివారంనాడు పరరక్తమును ఇంజెక్షను చేసిరి. వారు కొంత అభివృద్ధి గాంచుచున్నారు. గాని యింకా చాలారోజులు పరుపుపట్టి యుండవలసియుండును.

ఖాన్ అబ్దుల్ గఫూరుఖాన్ మార్పునకు ఉత్తరువు

పెషావరు, అక్టోబరు 25:—
ఖాన్ అబ్దుల్ గఫూరుఖాన్ గారిని అబటాబాదు జైలులనుండి హరిపూరు జైలులకు మార్చుటకు ఉత్తరువులు జారీ అయినట్లు అధికారిత్వా తెలుస్తున్నది అక్కడ వారికి సాధ్యమైనంతవరకు అన్ని సౌకర్యాలు ఒక ప్రత్యేకవార్డు, వారు కోరినంతవైద్యసదుపాయము, గ్రంథాలు, వార్తాపత్రికలు వైద్యసహాయము యివ్వబడును. వారికి హరిపూరులో ఒక ప్రత్యేకబంగళా యిచ్చినట్లుకూడా ప్రభుత్వం తెలిపెననియు అందుకు గఫూరుఖాన్ గారు ఒప్పుకోక జైలులనివాసమే కోరినట్లు తెలుస్తున్నది.

పోలెండు సరిహద్దులోని లోవు కూడా జర్మనులు ఖాళీచేయుట

లండను, అక్టోబరు 25:—
లండనులో నున్న పోలెండు ప్రభుత్వాధికారులకు పోలెండు సరిహద్దులవద్ద యీ క్రిందివార్త వచ్చెను.
లోవ్ పట్టణమును జర్మనులు ఖాళీ చేయుటకు తయారగుచున్నారు. అచట అనేకభవనములను జర్మనులు మందుగనులు పెట్టి ధ్వంసం చేయుచున్నారు. అచటినుండి జర్మనులు ఖాళీచేసి పోవునప్పుడు సర్వనాశనం చేసి పోవుదురట.

'ట్రిబ్యూను' కోర్టు ధిక్కారపు కేసు

ముద్దాయిలు నిరపరాధులని ఫుల్ బెంచి తీర్పు

లాహోరు, అక్టోబరు 26:—
'ట్రిబ్యూను' పత్రికపైన తెచ్చిన కోర్టు ధిక్కారనేరపు కేసులో లాహోరు హైకోర్టు ఫుల్ బెంచిలో కూర్చున్న న్యాయమూర్తులు నేడు ఈ క్రిందిరీతిగా తీర్పు చెప్పిరి. ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తి మహమ్మదు మునీరు, న్యాయమూర్తి తేజసింగుగార్లు సదరు ఫుల్ బెంచిలో పాల్గొనిరి.
ఫిర్యాదులపై తెచ్చిన మూడు ధిక్కారపు నేరములలోను వారు నేరస్థులుకారని ప్రధాన న్యాయమూర్తి తీర్పు చెప్పెను. న్యాయమూర్తి తేజసింగుగారు ప్రధాన న్యాయమూర్తి తీర్పుతో ఏకీభవించిరి.
న్యాయమూర్తి మహమ్మదు మునీరుగారు ప్రత్యేకముగా ఒక తీర్పువ్రాసిరి. అందులో వారిట్లు వ్రాసిరి. "ట్రిబ్యూనుపత్రిక ప్రత్యేక ప్రతినిధియైన ఎ. సి. బాలి అరెస్టుపైన దాఖలు చేసిన హేబియస్ కార్పస్ దరఖాస్తులోని కొన్నిభాగాలను 'ట్రిబ్యూను'లో ప్రకటించుట, ఒకానొక ట్రాన్సఫర్ అర్జీని పత్రికలో ప్రచురించుచు దానికి పెట్టిన శీర్షికలు అను రెండుసేరముల విషయములో ప్రతివాదులు నేరస్థులు కారనే యభిప్రాయము. కాని బాలిగారి అరెస్టు విషయమై దేశభాషా పత్రికలు వ్రాసిన వ్యాఖ్యలను, ట్రిబ్యూను పత్రికలో ఉద్ధరించి ప్రకటించుటవల్ల సంపాదకుడైన సుబ్రహ్మణ్యముగారు కోర్టు ధిక్కారము చేసినారనియే నే నభిప్రాయపడుచున్నాను. అయినను ఇది ఆయన మనఃపూర్వకముగా చేసినసేరము కాదు గనుక ఈ నేరమునకై నే నాయనను శిక్షింపదలపలేదు."

భారతదేశము లో విమానోత్పత్తి

డైరెక్టరు బోర్డు నియమింపబడనుండుట

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 25:—
భారతదేశములో విమానములను తయారు చేయుటకు సప్లయి డిపార్టుమెంటు క్రింద కలకత్తాలో ఒక డైరెక్టర్లబోర్డు యేర్పరుపబడుననియు, ఈ బోర్డు డైరెక్టర్ జనరలుగా సర్ జేమ్సు పటర్ హీట్లీగారు నియమింపబడుదురనియు తెలియుచున్నది. శిథిలమైన విమానములను పైకితీయు పని భారతదేశములో ప్రాముఖ్యమునకు వచ్చుచుండుటచేత యిందుకు గూడ మరియొక డైరెక్టర్ బోర్డు యేర్పరుపబడునని యు తెలియుచున్నది.

చేనుగ్గపరిశ్రమకు తగినసూలు

చేనుగ్గపరిశ్రమకు తగిన నూలువిషయమై ఆలోచించుటకు మద్రాసులో డిసెంబరు మొదటివారమున సర్ అజీజుల్ హక్కుగారి అధ్యక్షతను సభ జరుగును. నవంబరు 29, 30 డిసెంబరు 1 తేదీలలో బెంగుళూరులో స్త్రీయు, పారిశ్రామిక పరిశోధనబోర్డు సభలలో నధ్యక్షత వహించి సర్ అజీజుల్ హక్కుగారు మద్రాసు వచ్చెదరు.

ఆస్ట్రేలియాలో ఇండియా హైకమిషనరు

బ్రిటిష్ ప్రభుత్వమువారి అంగీకారమునకు లోబడి, ఈ దేశములో ఆస్ట్రేలియావారు హైకమిషనరును నియమించునూచనను ఇండియా ప్రభుత్వమువారికి ఆక్షేపణలేదని తెలియుచున్నది. ఆస్ట్రేలియావారు ఈ దేశములో హైకమిషనరును నియమించుచో, ఇండియా ప్రభుత్వమువారు ఆస్ట్రేలియాలో తమ హైకమిషనరును నియమించెదరు. అప్పుడు రెండు స్వతంత్ర అధినివేశములు, అనగా దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలలో భారత హైకమిషనరు లుందురు వెస్టు ఇండీసు, ఫిజీ, ఈ స్టాఫ్రికాలలో భారత ఏజంట్లను నియమింపవలసినదని స్టేట్ కౌన్సిలు తీర్మానము ననుసరించి ఇండియా ప్రభుత్వము కలోనియల్ ఆఫీసువారిని కోరనియు, కలోనియల్ ఆఫీసు ప్రత్యుత్తరమునకై ప్రభుత్వమువారు వేచియున్నారనియు తెలియుచున్నది.

సరికొత్త ప్రయత్నము

(1-వ పేజి తరువాయి)

మయినకార్యక్రమము ఏర్పాటు చేయవలెను. రాజ్యాంగపద్ధతులను నిర్ణయించుటకును, వాని నమలుజరుపుటకును భారతీయులలోనుండి తగినవారిని తీసుకోవలెను. పెద్ద పెద్ద రాజ్యాంగచట్ట నిర్మాణముల కొరకు కెదురుచూడకుండ భారతదేశపు అనుదినపరిపాలనను భారతీయులచేతనే సాగింపవలెను. ఈ కార్యక్రమమును కొనసాగింపగలిగినయెడల వైస్రాయి ప్రభువు భారతదేశీయుల వాంఛితమునేకారు, అఖిల ప్రపంచవాసుల వాంఛితమును కూడ ఆదరించినవారు కాగలరు."

"మురికిగూడెములు పోవాలి"

ప్రజారోగ్యపరిశీలన కమిటీకి వైస్రాయిసందేశం

ఢిల్లీ, అక్టోబరు 26:—
కమిటీ ప్రెసిడెంటగు సర్ జోసెఫ్ బోరుగారి అధ్యక్షతను నేడు ప్రజారోగ్య పరిశీలనాభివృద్ధి కమిటీసమావేశము జరిగెను.
ఈ సభను ఉపక్రమించుచు విద్య ఆరోగ్యశాఖల మంత్రియగు సర్ జోగేంద్రసింగుగారు ప్రారంభోపన్యాసమొసంగుచున్నట్లు చెప్పిరి.
ప్రతిజిల్లాలోను ఆదర్శప్రాయమైన గ్రామము నొకదానిని నిర్మించవలెను. ఈ ఆదర్శప్రాయములో ఆరోగ్యకరమైన యిండ్లను విధులను ఏర్పాటుచేయవలెను. ఈ పనిని ఇప్పుడుకూడా ఆరంభించవచ్చును.

వైస్రాయి సందేశము

ఈ కమిటీసభకు వైస్రాయి యీక్రింది సందేశమును పంపెను.
భారతదేశ ప్రజలు వ్యవసాయమును నమ్ముకొని జీవించువారు, చిన్న చిన్న భూవసతులు గల ఆసాములు అధికసంఖ్యాకులుగా నున్నారు. భారతీయులు చాలా పేద స్థితిలో ఉన్నారు. ఈ దేశంలో పేద పాట జనులు నివసించెడి మురికిగూడెములు చాలా కలవు. అట్టి మురికిగూడెములను తొలిగించాలి. తిరిగి అట్టివి పట్టణములలో ఏర్పడకుండా కట్టుదిట్టమా చెయ్యాలి. మన్యజ్వర కిమిని నిర్మూలించెడి క్రిమిసంహారక వృక్షములు కొన్నికలవు. అట్టి వృక్షములను భారతదేశమంతటను విరివిగా పెంచి వ్యాపింపజేయవలెను. దోమతెరలను ఎక్కువగా చౌకగా తయారుచేసి సప్లయి చేయవలెను. ప్రజలకు ఎక్కువ వైద్యసహాయం లభించేటట్లుగా ఔషధాలయములను వైద్యసహాయ మందిరములను వృద్ధిచేయవలెను. ఇతరదేశాలలో గ్రహింపబడిన నూతన విషయము ను గ్రహించి ఉపయోగపరచవలెను.

బెంగాలు ఆహారపరిస్థితి మరింత హీనమైనది

పూర్ణప్రయత్నము అవసరమని శ్రీమతి పండిట్ అభిప్రాయం

కలకత్తా, అక్టోబరు 25:—
బెంగాలులో ఆహారపరిస్థితి మరింత హీనమై యున్నదని అక్కడ రెండువారాలు పర్యటనచేసి వచ్చిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌గారు అభిప్రాయం తెలుపుతూ, క్షామబాధనివారణకు పరిపూర్ణమైన ప్రయత్నాలు సాగించుట అత్యవసరమైయున్నదని ప్రకటించియున్నారు. బెంగాలులో క్షామపరిస్థితులగూర్చి అమెరీగారు తెలిపిన వివరాలు నిజపరిస్థితికి విరుద్ధముగా నున్నదని శ్రీమతి పండిట్‌గారు తెలుపుచున్నారు. తిండిలేక ప్రజలు యింకా దుర్భరమైన బాధలు పడుతునేయున్నారు. దానితోపాటు జబ్బులుకూడా రాష్ట్రమంతటను యెక్కువయైనవి. మలేరియా, కలరా, రక్తవేదులు మున్నగువ్యాధులు యెక్కువగా వ్యాపించుచుండుటచే పేదవారు అధికసంఖ్యాకులుగా మరణిస్తున్నారు. తగినంత వైద్యసహాయం లేకున్నది.
ఆహారము వైద్యసహాయము చేయజేయి ప్రభుత్వం లేనిపోనివాగ్దానాలు చేసి పరిస్థితి బాగుపడగల దని ప్రజలను నమ్మింపయత్నించుట సరికాదు. రాష్ట్రప్రభుత్వము కేంద్రప్రభుత్వము పట్టుదలతో సర్వప్రయత్నాలు చేసి రేషనింగు అమలు పరిస్తేనే గాని ప్రజలబాధ తగ్గించుటకు సాధ్యపడదు.
అనధికారులు ప్రభుత్వోద్యోగులతో కూడా సహకారంతో పని చేయకపోవుటేగాక విమర్శలు కూడా చేస్తూ యిబ్బంది కలిగిస్తున్నట్లు గావింపబడిన ఆరోపణ నిజం కాదని ఋజువుగా చెప్పవచ్చును అని శ్రీమతి పండిట్‌గారు ప్రకటనలో తెలిపిరి.

మద్యనిషేధవిధానం అంతమొందునా?

ప్రస్తుతం మదరాసురాష్ట్ర

Empties

దయ చేసి

మీఖాళీ సిగరెట్టు ప్యాకెట్లు

పొగాకు దుకాణదారునకు

వాపసు చేయండి.



జ్ఞాపకముంచుకొనుడు

మీరు ఖాళీ సిగరెట్టు ప్యాకెట్లు

వాపసుచేయకపోతే, అతడు

మీకు సిగరెట్లు ప్యాకెట్లతో

సప్లయిచేయజాలక పోవచ్చును.



కాగితము

యుద్ధపు మందుసామానులలో ఒకటి,

దానిని వృథా చేయవద్దు.

INSERTED BY THE IMPERIAL TOBACCO CO. OF INDIA LTD.

EMP-11

వేజీలు **సంపూర్ణభక్తవిజయము** వెల

840 6-0-0

మన ఆంధ్రు లెరుగని మహాభక్తుల చరిత్రము లెన్నో యిందున్నవి. కావునను యీ సంపూర్ణభక్తవిజయము. హిందూదేశమంతయు తిరుగలేనివారును, అనేకభాష లెరుగనివారును, స్వయముగ మహాభక్తులను సేవించి యుండనివారును ఇది చదివినచో భక్తియొక్క సంపూర్ణత తెలిసికొనగలరు. దళసరికాగితాలు. కాలికోబైండు. రు 6/- మాంచే పంపి రైలు స్టేషన్ తెలుపువారికి ఖర్చులంపరించి పుస్తకమంపెదము. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి

తే — యా — కు — క — థ — నెం. — 2

డార్జిలింగు తోటలలో తేయాకు మొక్కలను నాటుట.

పెరుగుదల...

నారుమడులనుంచి వచ్చిన లేతమొక్కలు స్థానభేదమునకు చక్కగా అలవాటు చేయబడుచున్నవి.

నారుమడుల తొలూకు మట్టికప్పబడిన వేళ్లతో నీ మొక్కలు 4 మొదలు 6 అడుగుల ఎడముగా నాటబడుచున్నవి. ఇవి ఇచటనే పెరిగి పెద్దవై తమ జీవితమును వెళ్లబుచ్చుకొనును.

కాలక్రమమున లేత దుబ్బులకు ఆకు రాల్చెదరు. ఈవిధముగా తొలి ఆకుతొడుగు రాల్చుటవలన తిరిగి విరివిగా ఆకు తొడుగును.

ఆకు రాల్చిన అనంతరము తగుమాత్రము క్రొత్తయాకు తొడిగిన పిదప అచట తోట ప్రాంతమంతయు ఆకు పచ్చని తివాసి పఱచినట్లుండును. ఇప్పుడాకు గిల్లుటకు ప్రారంభింపనగును.

బ్రూక్ బాండ్

గంజాంజిల్లా ఫుడ్ కాన్ఫరెన్సు

రాజబహదూర్ కల్లికోటగారి ప్రసంగం

(మా విలేఖరుల వద్దనుండి)

బరంపురం, అక్టోబరు 22:— నిన్నటిదినము మ్యునిసిపల్ ఆఫీసులో శ్రీ రాజబహదూర్ కల్లికోటగారి అధ్యక్షతను పైసభ జరిగెను. ప్రముఖులు చాలా మంది హాజరైరి. అధ్యక్షులు యిట్లు చెప్పిరి.

"అన్నివిధాలా కొరతబడియున్న రాష్ట్రము ఒరిస్సారాష్ట్రము. ఇతరరాష్ట్రాలకు ఏవిధంగాను యిది సహాయపడలేదు. ఒరిస్సాలోని 6 జిల్లాలలో 4 జిల్లాలు కాటకంతో క్షామబాధాపీడితులై నిత్యం అనేక వందలమంది చచ్చిపోతూవుంటే ఒరిస్సా ప్రధాని యీరాష్ట్రంలో అదనపుసరుకు ఉన్నట్లుగా 4 లక్షల మణుగుల బియ్యం యితరరాష్ట్రాలకు వాగ్దానంచేయడం చాలా ఆశ్చర్యం - శోచనీయంగా వుంది. కుక్కతోపాటు ఆకులు నాకుతున్నవారిని యీ జిల్లాలలో ఎంతో మందినిస్వయంగచూచాను. కవాలే రోడ్లమీద నడుస్తున్నాయంటే ఆశ్చర్యం లేదు. ఒరిస్సా గవర్నమెంటువారు ఒరిస్సా లోటురాష్ట్రం అని ప్రకటించకపోవడమే యీ దుస్థితికి కారణం బెంగాలుకు ఒరిస్సా ఎంతమాత్రం సహాయం చేయకూడదు. సహాయంచేసే స్థితిలో ఎంతమాత్రం లేదు. పై రాష్ట్రాలనుండి ఒరిస్సాకు యిప్పుడు ఆహారపదార్థాలు దిగుమతి కావాలి. ఒరిస్సాదుస్థితి చూడవలసిందే గాని ఊహించవలసింది కాదు. ఒరిస్సా గవర్నరు ఒకదఫా వచ్చి యీ రాష్ట్రంలో ముఖ్యంగా గంజాంజిల్లాలో పర్యటనంచేసి యిక్కడి క్షామం ఏ డిగ్రీలోవుందో వారికి పూర్తిగా తెలిసివస్తుంది." అని చెప్పిరి తదుపరి యీ క్రింది తీర్మానములు కావించబడెను.

ఈ జిల్లాలో క్షామబాధితుల పరిమితి గ్రహిస్తూ, ఆహారపదార్థాల కొరతను గమనిస్తూ యీ జిల్లానుండి పై రాష్ట్రాలకు ఆహారపదార్థాలు ఎగుమతిచేయక, దిగుమతులకు రాష్ట్రీయప్రభుత్వమువారు అవకాశములు కలిగించవలెను.

ఈక్షామపరిస్థితులనుండి బైటపడుటకు తగిన మార్గములను ఆలోచించుటకు ఒక కమిటీని ఏర్పాటు చేయవలెను.

ఒరిస్సామంత్రులు తా మొనరించిన తప్పును ఒప్పుకొని సవరించుకొనిపక్షంలో ఎమ్. ఎల్. ఎ లందరు తమ అవిశ్వాసమును ప్రకటిస్తూ రాజీనామా యిచ్చుటకును, లెజిస్లేటివ్ డ్యూటీస్ చేయని మంత్రులను గవర్నరు డిస్‌మిస్ చేయుటకును, గంజాంజిల్లా తరుపున ఎసెంబ్లీలో ప్రతినిధులుగా వెళ్లి ఎమ్. ఎల్. ఏ. లు వెంటనే మినిస్ట్రీకి ఎటువంటిసహాయం చేయకూడదని తీర్మానములు గావించిరి.

బందరు జర్నలిస్టు సంఘము:

బందరు, అక్టోబరు 23:— నిన్నటిదినము బందరు జర్నలిస్టుసంఘమువారు సమావేశమై, మద్రాసువాస్తవ్యులగ శ్రీ శ్రీపతి చంద్రశేఖరుగారిని కొలంబియా యూనివర్సిటీవారు తాము స్థాపించిన "స్కూల్ ఆఫ్ జర్నలిజమ్" నకు ఉపాధ్యక్షులుగ నియమించినందుకు, వారికి వందనము లర్పించుచు, శ్రీ చంద్రశేఖరుగారిని అభినందించిరి. మఱియు, సంఘమువారు మదరాసు, ఆంధ్రవిశ్వవిద్యాలయములవారిని, ఇట్టి జర్నలిజమును బోధించు కళాశాలలను స్థాపించుట అత్యవసరమనికోరుచు దాక్షిణాత్యులలోను, ఆంధ్రులలోను ఇట్టి గౌరవమునకు తగువారు పలువురుకలరని హెచ్చరించిరి సంఘమువారు, అమృతబజారుపత్రికపై, బంగాళీరాష్ట్ర ప్రభుత్వము విధించిన (ముందుపరిశీలన) ఆజ్ఞను విమర్శించుచు, అది పత్రికావాగ్బంధము చేయుటయే గాక వేరు కాదనిరి. పిమ్మట, సమావేశమందు, వి. జి. హార్నిమనుగారు, ఆలహాబాదుహైకోర్టువారి ఉత్తరువులను గురించి చూపిన ధైర్యమును మెచ్చుకొనుచు, వారిని అభినందించిరి.

ఆంధ్రరాష్ట్ర జర్నలిస్టు కాన్ఫరెన్సువారి సమ్మానసంఘమువారి సమావేశమందును, యిట్టితీర్మానములు చేయబడెను. శ్రీ కుద్దూరి శేషాచలంగారును, శ్రీ సు. వెంకుబ్బారావుగారును, ఆయా సమావేశములకు అధ్యక్షత వహించిరి.

గుంటూరు

అక్టోబరు 22:— నిన్న సాయంకాలము కూనుగుంట్ల నాగరత్నంకంపెనీలో బొంబాయి మ్యూచుయల్ భీమా కంపెనీ కార్యదర్శి హెచ్. హెచ్. మిస్త్రీగారికి గొప్ప విందొసంగబడెను. పురప్రముఖులు హాజరైరి. శ్రీయుతులు యస్. యే. రామస్వామి, కె. నారాయణరావుగార్లు ఈ సమయమున కార్యదర్శి శ్రీయుత మిస్త్రీగారిని ప్రశంసించుచు మాట్లాడిరి.

శ్రీయుత శేషగిరిరావు, మ్యానేజరు ప్లాంటర్సు కేఫీ ప్రొపెగ్యాండగారు తమస్వంత ఆఫీసులో "టీపార్టీ చేసిరి". శ్రీయుత యస్. యే. రామస్వామిగార్లు మిస్త్రీ కార్యదర్శి టి. నారాయణరావు, తదితరులు హాజరైరి.

ఆదవానిలో ఖాదీ ఉత్పత్తి కేంద్రము

సర్ విజయాగారు ప్రారంభోత్సవం జరిపిరి

(మా విలేఖరులవద్దనుండి)

ఆదవాని, అక్టోబరు 21:— ఆదవానిలో నిన్న సాయంకాలము శ్రీ విఠల్‌దాసుగారి కాటన్ ప్రెస్ ఆవరణలో బహిరంగసభ గావింపబడెను. సభకు శ్రీ టి. జి. తిమ్మయ్య శెట్టిగారు అధ్యక్షత వహించియుండిరి. ప్రార్థనానంతరము శ్రీయుత, విద్వాన్. తంగిరాల రామమూర్తిగారు సభికులకు విజయాగారిని ఎలుకపరచిరి. తర్వాత ఆదవాని పౌరులు సర్ విజయాగారికి సన్మానపత్రము సమర్పించిరి.

శ్రీ విజయాగారు ప్రత్యుత్తర మొసగిరి. రాయలసీమ క్షామనిధినుండి ఇవ్వబడిన 5 వేలుతో స్థాపింపబడిన ఖాదీ ఉత్పత్తి కేంద్రమును సర్ విజయాగారు ప్రారంభించిరి. "దానికి శ్రీ విజయా ఖాదీ భాండార్ ఆదవాని" అను నామకరణము చేయబడెను ఈ దినం ఉదయం బయలుదేరి అలూరు - హొలహర్వి గ్రామములు దర్శించి బళ్ళారి సాయంకాలం చేరుకొందురు.

కాకినాడ మ్యునిసిపలు కౌన్సిలు

కాకినాడ, అక్టోబరు 23:— హెల్తు ఆఫీసరుగారి నోటు భిన్నముగా నున్నప్పటికి ఆరోగ్య శాఖవారము జరుపుటకు నిన్న సాయంత్రం జరిగిన కాకినాడ మునిసిపలు కౌన్సిలు సమావేశములో తీర్మానింపబడెను. కౌన్సిలు రు 200 దానికొరకు పాంక్షనుచేసి, వైరుమన్ శ్రీ వైడా వెంకటనారాయణగారు అదనముగా విరాళము నొసంగిన రు 200 లకు అభివందనములు తెలియజేసెను. ప్రతి సంవత్సరము నగరంలో ఆరోగ్యవార ఉత్సవానికి పౌరులవద్దనుంచి వగ్గరగా రు 1000 వరకు చందాలు వ్రాయబడుచున్నవి.

మ్యునిసిపలు కౌన్సిలు జీవితము 1-10-44 వరకు పొడిగించుచూ వచ్చిన జి. ఓ. ను, బల్లపన్ను అర్ధ సంవత్సరానికి అర్ధరూపాయి చొప్పున తగ్గిస్తూ కౌన్సిలుచేసిన తీర్మానానికి అనుమతి నిరాకరిస్తూ వచ్చిన జి. ఓ. ను, కౌన్సిలువారు రద్దుచేసిరి.

మ్యునిసిపాలిటీలో వినోదాలపన్ను వసూలుచేసేపని తిరిగి మ్యునిసిపాలిటీకే సంక్రమింపజేయవలసినదని కౌన్సిలు ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానించెను. ప్రస్తుతం కేల్సుటాక్సు డిపార్టుమెంటువారిచే యీపని నిర్వహింపబడుచున్నది.

సరిగ పప్లయి లేనందున బియ్యం రేషనింగు నగరంలో అమలుపఱచవలసినదని ప్రభుత్వమువారిని కోరుచూ ఒక కౌన్సిలరు నోటీసిచ్చిన తీర్మానము కౌన్సిలువారి అనుమతితో ఉపసంహరించుకొబడెను.

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి 78-వ జన్మదినోత్సవము

రాజమహేంద్రవరము, అక్టోబరు 21:— శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిగారి 78-వ జన్మదినోత్సవసందర్భమున రాజమహేంద్రవరములో 19-వ తేదీని రెండుసభలు జరిగెను. మ్యూజియముతోటలో జరిగినసభకు శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతన వహించిరి. గౌతమ గ్రంథాలయములో జరిగిన సభకు శ్రీ విస్సా అప్పారావుపంతులుగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ తల్లావఝుల శివశంకరశాస్త్రి, పిలకా గణపతిశాస్త్రి, చింతపెంట వెంకటరమయ్య, అడవి శంకరరావుగార్లు సభలో ఉపన్యసించిరి. ఉపాధ్యాయ పండితపరిషత్తువారు సన్మానపత్రమును సమర్పించిరి. శ్రీ కేటవర్తి పున్నయ్య, కారుమూరి సర్వేశ్వరింగంగార్లు, బొల్లాప్రగడ్డ వెంకటచలమమ్మగారు కవిగారికి నూతనవస్త్రములను సమర్పించిరి.

అఖిలభారత వాతావరణం

పూనా, అక్టోబరు 26:— (1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) గడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు అక్టోబరు 22 వ తేదీ ఉదయం 8 గం॥ వరకు లెక్కలు దిగువ ప్రకటింపబడియున్నవి.

	(1)	(2)	(3)
అలహాబాదు	79	66	0
బొంబాయి	93	74	0
కలకత్తా	91	76	0
కాన్పూరు	80	67	0
కటకం	92	76	0
డార్జిలింగ్	64	49	0
ఢిల్లీ	89	59	0
డేరా డన్	80	59	0
జబల్పూరు	100	68	0
కరాచి	88	71	0
లాహోరు	95	60	0
లక్నో	78	67	0
మదరాసు	88	75	0.1
నాగపూరు	86	61	0
పాట్నా	83	69	0
పెషావరు	86	60	0
షిలాంగ్	76	58	0
సిమ్లా	64	50	0

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, అక్టోబరు 26 —

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు బోస్తాగిడ్డంగులు)	
క్రొత్తరకం మెక్కిపప్పు ఆఫీసురకం	
,, ,, ,,	79-0-0 79-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	స్టాకులేదు
ఎక్స్‌పెల్లర్ (Inclusive of sales tax)	Rs. 178-0-0
టెంకాయనూనె 38 పౌనులు గల డబ్బా 1-కి	17-6-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	206-0-0

పప్పు

కాన్పూరు	48-15-8 46-5

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 26:— 1-0 గం

పవరను 1-కి (టోకు ధర)	55-8-0
పవరను 1-కి (చిల్లర ధర)	55-12-0
పెట్లా బంగారు (తులం)	82-0-0
గోల్డు మోసా తు 1-కి	81-0-0
సీమవెండి తులము 100-కి (రాడి)	125-12-0
వెండి తులం 1-కి	1-4 6

లోహపు మార్కెటు

మదరాసు, అక్టోబరు 26:—

ఇనుముకమ్మచీలలు "1" పౌను 1-కి	రూ. 1-12-0, "2 8" పౌను 1-కి 1-8-0
"3 నుండి 6" పౌను 1కి	రూ 1-2-0.
ఇనుము కొయ్య మరచీలలు షిలింగు 1 కి	రూ 6-8-0.
చేతిపంపులు నెం. 2.	రూ 36-0-0 ఇంగ్లీషు
,, ఇండియను రకము	28-0-0
గొట్టనూతులపంపులు 1¼" 1½"	రూ 14-0-0
కరోయిల ఇత్తడిమూతలు ½"	రూ 2-8-0
¾"	రూ 3-0-0.
యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు	రూ. 55-0-0 (హండ్రెడ్ వెయిటు)
ఉక్కు యిరుసు కడ్డీలు	రూ. 65-0-0
ఎం. ఎస్. రౌండు లేకలు ½"	రూ 44.
3/8"	రూ 40.
⅛"	రూ 38.
ఉక్కు లేకలు 4" × 2" × 2" 13 లేకల కట్ట	రూ 54.
మలాము లేకు 26 బి. డబ్ల్యు. జి.	రు. 55-0-0,
24 బి. డబ్ల్యు. జి.	రు 45-0-0
22 బి. డబ్ల్యు. జి.	రూ 55-0-0.
మలాము తీగెలు 16 నుండి 18 బి. డబ్ల్యు. జి. హండ్రెడ్ వెయిటు	రూ 350.
20 నుండి 24 ,,	400 నుండి 600-0-0
యం. యస్. అడ్డగడియములు మరలు 1 పౌ 3/8"	రు 1-12.
½" పైగ	1-2-0
ఇత్తడి గుండ్రనికడ్డీలు ¼" నుండి ⅜"	రూ 3-4-0
యల్. బి. ½" పైగా	రూ. 3-0-0

ప్రత్యేక శోభ

అందమైన శిరోజములు స్త్రీకి ప్రత్యేకశోభ నియ్యగలవు. అవి ఆమె సౌందర్యాన్ని ఇనుమడింప చేయగలవు.

గొప్ప భారతీయ ఆయుర్వేదిక్ ఫార్మసీచేత తయారు చేయబడిన ముకుల్ యందు శిరోజములకు మెరుగు, తేజస్సు, సౌందర్యం ఇయ్యగల అపరూపమైన వనమూలికల సారం చేర్చబడినది. అందుకనే అది మీ శిరోజములకు కాంతినిచ్చి సౌందర్యవంతంగా చేయగలదు. ఒక సీసా వాడిచూడండి.

ముకుల్

అద్భుతమైన తలనూనె

దక్కన్ ఆయుర్వేదాశ్రమం ఫార్మసీ లిమిటెడ్,
సుల్తాన్ బజారు, హైద్రాబాదు. (దక్కను)

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు. ఆలమూరు పోస్టు. తూ॥ గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 30 బ్రాంచి ఆఫీసులుగలవు. కేటలాగు ఉచితము.

37 సంవత్సరాల క్రితం.....

యునైటెడ్ ఇండియావారు మొదటి పాలసీని వ్రాసినప్పుడు, మన దేశంలో ప్రజలను జీవితభీమా ద్వారా రక్షించవలెనను ఉద్దేశ్యము బాల్యావస్థలోనే యున్నది. అది కేవలము ఒక నూతన భావము.

నేడు...

యునైటెడ్ ఇండియా మీరు విశ్వసింపదగిన పేరుగానున్నది.

BOMBAY BUILDING

BANGALORE BUILDING

యునైటెడ్ ఇండియా వారి యీ విజయము బహు సులభమైనది. అది 37 సంవత్సరాలలో, నెమ్మదిగాను, జాగ్రత్తగాను, ముందు వెనుక లాలోచించుచూ, రూ. 6,75,00,000 లు అమలులో నున్న భీమా మొత్తము, రూ. 1,80,00,000 ల ఆస్తులు, రూ. 39,40,000 ల వార్షికాదాయములను పోగుచేయుచు చేసిన అభివృద్ధి, ఈ విజయసాధనలు, సంస్థయొక్క పటుత్వము, ప్రాధాన్యములను తెలియపర్చును.

CALCUTTA BUILDING

MADRAS BUILDING

యునైటెడ్ ఇండియా

లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

'యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,'
ఎస్‌ప్లనేడ్, :: మద్రాసు.

ఇండియాలో అంతటా బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

వెన్న

పరిశుద్ధమైన పచ్చని సాల్టెడ్ టేబుల్ వెన్న మద్రాసు ఎఫ్.ఒ.ఆర్. కు పౌను 1-కి రు. 1/6/- చొ॥న 35 పౌనులు ఒకే టిన్నులో ప్యాకుచేయబడినది అమ్మబడును. కనీసం ఒక టిన్నుకు ఆర్డరు పంపవలెను.

BEALE'S DAIRY,
Colaba causeway, York House,
Bombay 1.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నడుమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగచేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

స్వస్తిక్ 777 వాషింగు సోపు

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, బొంబాయి 15.

మీ వ్రాతపనులకు

రేడియో స్టైలను

మించినది లేదు.

స్టేషనరి వర్తకు లందరి వద్దను దొరుకును.

ఉత్తర సర్కారులకు యేజంట్లు:
శ్రీపాద రామయ్యగారు బి. ఏ.,
కాకినాడ.

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు నన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునే గొప్పతనం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 4(2-79)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం. నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధముపంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA,
Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు అప్పాఅండ్ కో, చైనాబజారు, మద్రాసు.

మద్రాసు ఆఫీసు: 317, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

విమానదాడి హెచ్చరికలు

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, అక్టోబరు 25:—

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

అక్టోబరు 11-12 తేదీలమధ్య రాత్రిలో మదరాసుపై విమానదాడి జరిగినపుడు ప్రజలను హెచ్చరించలేదని విమర్శలు బయలుదేరినవి. వరదలవలన ఎలక్ట్రిసిటీ సప్లయి చెడినందున శంకూద వీలులేకపోయెను.

ఈ సందర్భమున ప్రభుత్వంవారు ప్రజలకో సలహా చేయుచున్నారు. మరల విమానదాడి జరిగినచో ప్రతిసారి బాంబులు పడేముందే హెచ్చరిక చేయ వీలుండక పోవచ్చును. అంతకన్న, దాడి అతిస్వల్పమైనదిగ నుండునని తెలిసినపుడుగాని అనుమానించబడినపుడుగాని ప్రభుత్వంవారు హెచ్చరిక చేయగలమని పూచీ పడరు. అట్టి సందర్భములందు ప్రజలు బాంబులు పడే శబ్దం వినీ వినడంలోనే, శంకూదినను ఊదకున్నను ఆరబయటనుంచే, రక్షణ గుహలలోనికో యింట్లోనికో పోవలెను. కప్పులోపలనే వుంటే బయటకు రాగూడదు.

ఆంధ్రమహాసభ రాజకీయ తీర్మానము

(1 వ పేజి తరువాయి)

మెంరుకు చేయ వీలులేదో తెలియదు. లిన్‌లిత్గో ప్రభువు పరిపాలనాకాలములో నేర్పడిన గవర్నర్ల పరిపాలనమువల్ల మితిలేని అవర్థములు కలుగుటచే మంత్రులసంఘము ద్వారా పరిపాలన నిర్వహించు టెంత అవసరమో స్పష్టమైనది. సమష్టి మంత్రిత్వ బాధ్యత లేని మంత్రుల పారిపాలనమున ఊహింప శక్యము కాదు. యుద్ధనిర్వహణ విషయమున, భారతదేశరక్షణమునకు మన సగల బాధ్యత భారతదేశములో నేర్పడగల మిత్రమండలి యుద్ధసంఘ అధికారమునకు లోబడియున్నచో మనకుఅభ్యంతరము లేదు. ప్రాచ్యఖండమందలి బ్రిటిషు,డచ్చి మున్నగు సామ్రాజ్య తత్త్వముల వ్యాపనమునకు తాము యిదివరకువలె సాధనభూతముగా నుండమని భారతీయులు ప్రకటించుట నైతికముగా అత్యవసరమై యున్నది. ఈ కారణముచేత బర్మాకు స్వాతంత్ర్య మొసంగవలెననియు, ఇండోనీసియాను స్వాతంత్ర్యముకై సిద్ధము చేయవలెననియు మనము కోరదగియున్నది.

సమాప్తము

మరెట్టి మరతులను కాంగ్రెసువారంగీకరింపరని తలతును. వీనికంటె చాలా భిన్నమగు మరతుల నంగీకరించుటకంటె చెరసాలలోనే యుండుట ఉత్తమమని వారు తలపవచ్చును. జాతీయప్రభుత్వము దేశమందలి తటినీ యుద్ధప్రయత్నమునందు కలియదీసికొని రాగలదని నమ్ముచున్నాను. యుద్ధానంతర మేర్పడు శాంతివ్యవస్థ యెట్టిదైనన సంధిసభలో ఇంగ్లండు సర్వాధికారము కల భాగస్వామిగా నుండదు. ఈనాడు సహాయము చేయనిచో మహానర్థము వాటిల్లునన భయము లేకుండ భారతదేశ మప్పుడు సంధిసభలో పాల్గొనవచ్చును. భారతదేశమునందేర్పడిన రాజకీయప్రతిష్టంభనము జక్కప్రదముగా యుద్ధమును నిర్వహించుటకు సహకారిగా నుండకపోవుటచేత కార్యాచరణదక్షుడగు వాయిస్రాయు రాజకీయసమస్యా పరిష్కారమునకు మరియొక ప్రయత్నము చేయక తప్పదని నమ్ముచున్నాను.

సి. వి. రెడ్డిగారు తీర్మానమును సమర్థించిరి.

తీర్మాన మేకగ్రీవముగా నామోదింపబడెను.

ఆంధ్ర విశ్వవిద్యాలయమువారి అశ్రద్ధ

ఆంధ్రచరిత్రను గూర్చియు, ఆంధ్రవిజ్ఞానమునుగూర్చియు పరిశోధనలు చేయువిషయమై ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు కలుగజేయుచున్న అశ్రద్ధకు సంతాపము దెలుపు తీర్మానమును శ్రీ మారేమండ రామచంద్రశాస్త్రిగారు ప్రతిపాదించిరి. ఇట్టి పరిశోధనకై విశ్వవిద్యాలయమువారు వెంటనే ఒకశాఖ నేర్పరుపవలెనని తీర్మానముకోరెను శ్రీమతి బత్తుల కామాక్షమ్మగారు తీర్మానమును సమర్థించిరి. తీర్మాన మేకగ్రీవముగా నామోదింపబడెను.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయము

తిరుపతిలో ఫస్టుగ్రేడు కళాశాల నేర్పరుపనిర్ణయించినందులకు సభవారు తిరుపతి దేవస్థానకమిటీ నభినందించుచున్నారు. ఈ కళాశాలను ఆంధ్రవిశ్వవిద్యాలయముగా సంబంధముగా చేయవలెననిసభవారు కోరుచున్నారు. మరియు దేవస్థానకమిటీవారు క్రమక్రమముగా ఈ కళాశాలను వెంకటేశ్వరవిశ్వవిద్యాలయముగా మార్చవలెనని సభవారు కోరుచున్నారు' అన తీర్మానమును గురవారెడ్డిగారు ప్రతిపాదించిరి. చందు సుబ్బారావుగారు సమర్థించిరి. తీర్మాన మామోదింపబడెను.

రాయలసీమలో ఆంధ్రవిశ్వవిద్యాలయశాఖలు

'యావదాంధ్రదేశ విజ్ఞానాభివృద్ధికిగాను ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు సంబంధించిన కళాశాలలను రాయలసీమలో నేర్పరుపవలెను. రాయలసీమయందలి కళాశాలలన్నిటిని ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు అనుబంధముగా చేయవలెను. ఈసలహాను ఆంధ్రవిశ్వవిద్యాలయమువారు వెంటనే అమలు చేయవలెను' అను తీర్మానమును శ్రీరాజా పెదసుబ్బారాయుడుశ్రేష్ఠిగారు ఉపపాదించిరి. శ్రీయుత నేతురావుగారును, శ్రీ రామిరెడ్డిగారును తీర్మానమును బలపరిచిరి. తీర్మాన మేకగ్రీవముగా నామోదింపబడెను.

ఎమ్. ఎస్. ఎమ్ రైల్వే ఉద్యోగములలో ఆంధ్రుల యిబ్బందులనుగూర్చి శ్రీ సీతాపతిగారు పంపిన తీర్మానము ఏకగ్రీవముగా నామోదింపబడెను.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్టు - సుఖ - చర్మ బొల్లి - ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు పెట్టుమొదట చికిత్స కనిపెట్టి, వేనకువేల కోరులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) రణుకు, (తూ॥గో)

విజయాగారికి కృతజ్ఞత

రాయలసీమ ప్రజానిధిదాతలకు కృతజ్ఞత

బొంబాయిలో రాయలసీమ ప్రజానిధికి విరాళములను పోగుచేసిన దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారికి, వారికి సహాయపడిన ఇతరులకు, విరాళములనొసగిన దాతలకూ వందనముల నర్పించుచూ ఆ నిధిని వినియోగించువిషయమై వారితో సహకారము చేయుటకు మహాసభతరపున సర్ విజయా, శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారు, శ్రీ తిమ్మప్పశెట్టిగారు, శ్రీ టి యస్. రామకృష్ణారెడ్డి ప్రభృతులుగల ఒక ఉపసంఘాన్ని నియమించుమా మహాసభ మరో తీర్మానాన్ని గానించెను.

మహాసభానిబంధనలు

మద్రాస్‌లో స్థాయిసంఘము సమావేశమైనపుడు ఆంధ్రమహాసభ నిబంధనలను తయారుచేయడానికి ఒక ఉపసంఘము నియమింపబడినది. ఉపసంఘంవారు చిత్తునిబంధనావళిని తయారుచేసినారు. (నిబంధనావళి 22 వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటింపబడినది.)

పైతీర్మానములు ఆమోదింపబడిన తరువాత యీ నిబంధనావళిపై దీర్ఘచర్చ జరిగినది. స్థాయిసంఘములోకూడా తీవ్రమైన చర్చ జరిగినపిమ్మట మహాసభలో ఆమోదము కొరకు ప్రవేశపెట్టబడినది.

ప్రాథమికసభ్యత్వమురుసుము నాలుగ అణాలు అని ఉపసంఘం సిఫార్సు నాలుగు అణాలు చాలా ఎక్కువ అనిన్నీ, సభ్యత్వరుసుము అందరికీ అనుకూలంగా వుండి, అందుబాటులో వుండాలంటే ఒక అణాకు తగ్గించాలనీ శ్రీ గండవరపు పానమూరెడ్డిగారు రొక్క సవరణను ప్రతిపాదించినారు. కొంత చర్చజరిగిన పిమ్మట మహాసభవారు సవరణను ఆమోదించినారు.

కార్యవర్గనిర్మాణం

ఉపసంఘం తయారుచేసిన నిబంధనల ప్రకారం కార్యవర్గసభ్యుల నందర్నీ అధ్యక్షులే నామినేటు చేసుకోవాలి. స్థాయిసంఘంలో దీనిమీదకూడా తీవ్రమైనచర్చ జరిగింది. కార్యవర్గము స్థాయిసంఘమువారు ఎన్నుకోవాల్సిందే అని స్థాయిసంఘసమావేశములో తీర్మానించబడింది. ఇది తిరిగి మహాసభలో చర్చకు రాగానే యెన్నికలవిధానానికి బదులు నామినేషన్ పద్ధతే వుండాలనే సవరణ ప్రతిపాదింపబడినది. ఈసవరణను పున్నయ్యశాస్త్రిగారు యెదిరించుచూ, నామినేషన్ పద్ధతికి బదులు యెన్నికల విధానమును కోరుటవల్ల మహాసభకు అధ్యక్షునియందుగల విశ్వాసము నమ్మకము ఏమాత్రము కొరవడలేదని గ్రహించాలన్నారు.

శ్రీయుత జి. తిమ్మప్పశెట్టి, రాజగోపాలశెట్టి, గిడుగు సీతాపతి, శ్రీమతి కడప రామసుబ్బమ్మగార్లు కాబినెట్ పద్ధతినే బలపరుస్తూ ఉపన్యసించారు.

అంతట ఇప్పటికే ఈ విషయంమీద దీర్ఘచర్చ జరిగింది గనుక చర్చను ముగించుతూ అధ్యక్షులవారు తీర్మానంమీద వోటు తీసుకో కడంగినారు. చాలామంది ప్రతినిధులు తాము కాబినెట్ పద్ధతిని ఖండించుతూ మాట్లాడదలచినామని తెల్పిరి. కాని అప్పటికే తాము చర్చను ముగించివేసినామని అధ్యక్షులు చెప్పినారు. పున్నయ్యశాస్త్రిగారులేచి కాబినెట్ పద్ధతికి అనుకూలంగా ఆర్గురిని మాట్లాడనిచ్చి అందుకు ప్రతికూలంగా మాట్లాడడానికి ఇద్దరికే అవకాశం ఇవ్వడం యెడల తమ అసమ్మతిని ప్రకటించినారు. అందువల్ల అధ్యక్షునిచర్య అనేక అనుమానాలకు అవకాశ మిస్తుందన్నారు. "లేదు, లేదు" అని కేకలు బయలుదేరినవి.

అధ్యక్షులులేచి, శాస్త్రిగారు చెప్పిన మాటలు తమ చర్యపై నిందా రోపణలుగా నించుచున్నవనీ, శాస్త్రిగారన్నది సమంజసంగా లేదనీ అన్నారు. ఈ విషయమై స్థాయిసంఘంలో చర్చ జరిగినపుడు తనకెట్టి అభిప్రాయం లేదనీ తమ తటస్థంగా ఉన్నాననీ స్పష్టంగా తెల్పితివని సర్ విజయాగారు చెప్పి రి. తనచే నియమింపబడినా, లేక స్థాయిసంఘంచే ఎన్నుకోబడినా ఏలాంటి కార్యవర్గంతో అయినా తాను పనిచేస్తానని అధ్యక్షులవారు ప్రకటించారు.

"ఆదే విధంగా బహిరంగసభలో యీ విషయం చర్చకు వచ్చినప్పుడు కూడ స్థాయిసంఘ సమావేశములో చెప్పిన విషయాలను తిరిగి చెప్పినాను. ఇప్పటికీ ఆ విషయమై నా అభిప్రాయం ఏమీ మారలేదు. కనుక నా ఉద్దేశ్యాలను అనుమానించుట న్యాయంగాలేదు. ("లేదు లేదు." అని కేకలు) రెండు సంవత్సరాలుగా ఆంధ్రులకు సేవ చేయడానికి ప్రయత్నిస్తూ ఉన్నాను. నాలో మీకు విశ్వాసంలేకుంటే ఆ మాట చెప్పవచ్చును. ("లేదు లేదు" మీలోమాకు పూర్తి విశ్వాసంవుంది" అనే కేకలు) విజయాకు జై అనే నినాదాలు మిన్నుముట్టినవి

పున్నయ్యశాస్త్రిగారు ఇలా సమాధానమిచ్చినారు.

"అధ్యక్షులలో విశ్వాసంలేదని నేను చెప్పదలచలేదు. వారికే వో ఉద్దేశాలను అంటగట్ట వలచలేదు. నా అభిప్రాయమును సరిగా ప్రకటించుటకు అవకాశమివ్వబడలేదనే నేచెప్పుచున్నాను. అందుపై మా అసమ్మతిని తెలియజేయుటకు నేనున్నూ, మా మిత్రులవారున్నూ కార్యక్రమంనుంచి ఉపసంహరించుకుంటున్నాము."

అప్పుడు చాలామంది ప్రతినిధులు తమస్థానములనుండి లేచి బయటకు నడువ సాగిరి. ఈ సమయంలో పైడిమర్రి సత్యనారాయణగారు లేచి ప్రతినిధులు శాంతము వహించి, కార్యక్రమమును సాగనివ్వవలసిందని కోరిరి. పున్నయ్యశాస్త్రిగారు తిరిగి తమస్థానమున కూర్చొనిరి. మిగిలినవారునూ యథాప్రకారం వారివారి స్థానాల్లో ఆసీనులైరి. పదిహేనునిమిషాల తరువాత తిరిగి శాంతి ఏర్పడింది.

తరువాత అధ్యక్షులవారు లేచి చర్చను ముగింపుచేయడంలో తన కేమీ వుద్దేశ్యం లేదనీ, కార్యక్రమాన్ని త్వరగా జరిగించటం ఒక్కటే తమ లక్ష్యం అనీ చెప్పి కాబినెట్ పద్ధతికి ప్రతికూలంగాఎవరైనా ముస్తాబు కూడాడర చ్చునారు.

గండవరపు హనుమారెడ్డి, చావలి బాలసుందర్రావు, పి. ఆదినారాయణగార్లు కాబినెట్ పద్ధతిని విమర్శించుతూ మాట్లాడినారు.

తరువాత పున్నయ్యశాస్త్రిగారు ఇలా ముగించారు.

"అధ్యక్షులయెడ నాకు చాలా గౌరవం ఉంది. కేవలం సిద్ధాంతాల మీదనే వారితో భేదించినాను. ప్రతినిధులు కాబినెట్ పద్ధతిని కోరుకుంటే నాకేమీ అభ్యంతరంలేదు. ఇదం అందరం అందుకు అనుకూలంగానే వోటు చేస్తాం. స్థాయిసంఘంవారు నా తీర్మానాన్ని ఆమోదించి యున్నందున నేను ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకో లేకుండా ఉన్నాను."

సర్ విజయాగారు పున్నయ్యశాస్త్రిగారిని, వారి ఉదార స్వభావ ప్రదర్శనకు అభినందించినారు.

తరువాత తీర్మానం, కాబినెట్ పద్ధతిని ఆమోదిస్తూ, ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

సమావేశాన్ని ముగించేస్తూ సర్ విజయాగారు ప్రతినిధులనూ, ప్రేక్షకులను, అందర్ని అభినందించుచూ, వారికి కృతజ్ఞతను తెల్పుచూ అంత్యోపన్యాసమును గావించినారు. ఆంధ్రమాతకూ జై, సర్ విజయాకు జై అను నినాదాలు మిన్నుముట్ట, 23 వ ఆంధ్రమహాసభాసమావేశం జయప్రదంగా ముగిసింది.

రామారావుగారికి విందు

ఉయ్యూరు కుమారరాజాగారు నేమలు హెరాల్డుపత్రికాసంపాదకులను శ్రీ కోటంరాజు రామారావుగారికి విందుచేసిరి. పలు వుద్గ్రంథ పత్రికారచయితలు శ్రీ శంభుప్రసాదుగారు, (ఆంధ్రపత్రికాసంపాదకులు) జి.వి. సుబ్బారావుగారు మున్నగువారు విందులో పాల్గొనిరి.

సర్ విజయాగారు నేటిరాత్రి మదరాసునకు బయలుదేరుచున్నారు. వారికి గొప్ప వీడ్కోలు ఉత్సవం యేర్పాటు చేయబడింది.

మదరాసు రేడియో

(27-10-1943 బుధవారం)

(వి. యు. యం. 211 మీ.) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 మ. 1-0 నుండి 1-30 టి. వరదాచారియార్ (వీణ) 1-40 రికార్డులు. 2-5 ఫిడేలువాద్యం. 2-10 యం. యస్. వేలుస్వామి. 2-30 హైస్కూల్ బాలికల ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 స్త్రీలకై ప్రసారం. 5-0 రికార్డులు. 5-30 యస్. నారాయణస్వామిపిళ్లై (నాగస్వరం) 6-15 రికార్డులు. 7-0 యుద్ధసహాయ ప్రయత్నంగూర్చి తమిళమున ప్రసంగం. 7-10 తమిళనాటకం. 7-45 జ్వాలతోరణం (నాటకం) 8-0 యస్. నారాయణస్వామిపిళ్లై (నాగస్వరం) 9-45 కిల్లిదుకాణము (తెలుగు) 8-45 యుద్ధసహాయ ప్రయత్నంగూర్చి ఆంగ్లమున ప్రసంగం. 10-0 నుండి 10-30 యస్. ఆర్. వెంకటేశన్.

(60-98 మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె. 2-5 తెలుగులో వార్తలు.

(48.78 మీ.) సా. 4-30 నుండి 5-30; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. 7-0 అధ్యాత్మరామాయణం కీర్తన. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-15 మదరాసు 1 లో వలె.

(60.98 మీ) రా. 9-30 రికార్డులు. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో వలె.



సుఖమైన నున్నని క్షౌరము

నేప్టీ బ్లేడులోని ఆ సన్నని ఉక్కు ముక్కతో క్షౌరం త్వరగాను, సులభంగాను చేసుకోవచ్చును. ఉద్యోగంలో వున్నవారికి, త్వరగా క్షౌరం చేసుకొని పైముకు ఆఫీసుకు వెళ్లేటందుకు సహాయపడుతుంది.

ఉక్కు, మన జీవితం ఒడుదుడుకులు లేకుండా నెమ్మదిగా సాగిపోయేటట్లు చేస్తుంది.

TATA and SCOB

తాతా అండ్ స్కాబ్,

తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ & ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

T. N. 3290



దీపావళికి ప్రత్యేకము

రోల్డ్ గోల్డ్, మాసిపోని ఉక్కు, క్రోమియం కేసులు గల క్రొత్త రకము గడియారముల స్టాకు యిప్పుడే వచ్చినది. స్త్రీ పురుషులకు ప్రశస్తమయిన చేతి గడియారములు.

ధరలు రూ. 40/-ల నుండి రూ. 115/-ల వరకు వున్నవి.

ఇంతవరకు యిండియాలో చూడని సరిక్రొత్త సరుకు.



వచ్చి వాటిని చూడండి

Orr & Sons Ltd

MADRAS. OOTACAMUND. RANGOON.

POST BOX No 317 MADRAS



DIAMOND T

మోటారు ట్రక్కులు

ప్రసిద్ధమైన డైమండు T బ్రేడుమార్కు క్రొత్త ట్రక్కులు, యుద్ధం అయిపోయిన వెంటనే, మీకు సేవచేయుటకు తయారుగా నుండును. గత 30 సం॥లకు పలికే వాటి ఖరీదులు చాలా సరసంగా నుండును—అని అందంగానుండి నమ్మకంగాను, శక్తివంతంగాను, పనిచేయును. అరవైకంటె మించిన దేశాలలో సర్వజనాదరణ పొందిన యీ డైమండు T ట్రక్కులు పాత మిత్రులను పరిచయం చేసుకుని, క్రొత్త మిత్రులను సంపాదించుకొనును.

అన్నిరకాలు...అన్నిసైజులు...1 నుంచి 20 టన్నులవరకు...
డీసెల్ అండ్ పెట్రోలు పవర్, ప్రత్యేక బస్సు మోడల్సు.

DIAMOND T MOTOR CAR CO. CHICAGO, ILLINOIS, U. S. A.

No. 594.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras